E69 NEWS

# తెలుగు గళం

సామాన్యుల గుండె చప్పుడు   జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
E69 NEWS ,తెలుగు గళం దినపత్రికలో
పని చేయుటకు నియోజకవర్గాలవారీగా
విలేకరులు కావలెను వాట్సాప్ నెం:
9959812941-9949356387

PUBLISHED: TELANGANA   సంపుటి : 01   సంచిక : 121   బుధవారం, ఏప్రిల్ 08, 2026   ఎడిటర్: రాయపర్తి భాను ప్రసాద్   పేజీలు: 08   వెల :05/-

## వచ్చే మూడ్రోజులు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు

- పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం



**హైదరాబాద్,ఏప్రిల్ 07 :**తెలుగు రాష్ట్రల్లో వచ్చే మూడు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. తాజా వివరాల ప్రకారం.. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉంది. ఉత్తరాంధ్ర, కోస్తాంధ్ర ప్రాంతాల్లో మేఘావృత


మిగతా2లో...

## ఇరాన్ నాగరికత అంతమై పోవడం ఖాయం

ఇష్టం లేకపోయినా చర్యలు తప్పడం లేదు

హర్మూజ్‌ను తెరవకపోతే విధ్వంసం తప్పదు

మరోమారు ఘాటుగా హెచ్చరించిన ట్రంప్



2లో

## ఆ లెక్కలతో మాకు సంబంధం లేదు

కేరళం సీఎం లేఖపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్,ఏప్రిల్ 07 :** తెలంగాణ రాష్ట్రంలో 2014-2023 మధ్య పరిపాలనకు, తమ ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆకాలం బీఆర్ఎస్-బీజేపీ దుష్పరిపాలన అని తప్పించుకొనే ప్రయత్నం చేశారు. అదే సమయంలో కేరళంలో మాత్రం గత యూడీఎఫ్ ప్రభుత్వాల వల్లే అభివృద్ధి జరిగిందని పునరుద్ఘాటించారు. కేరళం ముఖ్యమంత్రి పినరయి విజయన్ తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి రాసిన ప్రత్యుత్తరంలో 2023-24 నిటిఆయోగ్ ఎస్డీజీ సూచికను ప్రస్తావించిన విషయం

మిగతా2లో...

## ముగిసిన ప్రచారం

నేడు మూడు రాష్ట్రాల్లో పోలింగ్



**న్యూఢిల్లీ ,ఏప్రిల్ 07 :** కేరళం, పుదుచ్చేరి, అసోం రాష్ట్రాలలో శాసనసభ ఎన్నికల ప్రచారం మంగళవారం సాయంత్రం ముగిసింది. ఈ రాష్ట్రాల శాసనసభలకు ఒకే విడతలో గురువారం పోలింగ్ జరుగనుంది. కేరళంలో ఎల్డీఎఫ్, యూడీఎఫ్ మధ్య ప్రధాన పోటీ జరుగుతుండగా బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూడా తన ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తోంది. 2021 ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలలో 97 శాతం నెరవేర్చామంటూ ఎల్డీఎఫ్ ప్రోగ్రెస్

మిగతా2లో...

# కాంగ్రెస్ కోసం సైనికుల్లా పనిచేయాలి

● బిఆర్ఎస్, బిజెపిలకు అధికారం కల్ల ● నాగర్ కర్నూలు కాంగ్రెస్ కార్యక్రంలో పిసిసి చీఫ్



**నాగర్ కర్నూల్,ఏప్రిల్ 07 :** తెలంగాణలో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావాలంటే సైనికుల్లా పని చేయాలని పార్టీ కార్యకర్తలకు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. తెలంగాణలో బీఆర్ఎస్, బీజేపీలు అధికారంలోకి రావని ఆయన జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కావాలని బావా బామ్మర్దులు హరీశ్ రావు, కేటీఆర్ కొట్లాడుకుంటు న్నారని విమర్శించారు. మంగళవారం నాగర్ కర్నూల్‌లో కొత్తగా ఏర్పాటైన జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ పేదలకు చేసింది ఏమి లేదన్నారు. అలాంటి పార్టీ రాష్ట్రంలో ఎలా అధికారంలోకి వస్తుందని ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ గుండెకాయ గ్రామాల్లో ఉందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. గ్రామాల్లోకి వెళ్లి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయండంటూ కేడర్‌కు ఈ సందర్భంగా ఆయన సూచించారు. కులాలకు, మతాలకు, ప్రాంతాలకు అతీతంగా పని చేసే కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేయాలని కేడర్‌కు స్పష్టం చేశారు. పార్టీలో అందరికీ అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు. అలాగే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేసి.. లక్షల ఎకరాలకు సాగు నీరు ఇవ్వాలన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని కేంద్రాన్ని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ.. తన పాదయాత్రలో అన్ని విషయాలను తెలుసుకున్నారని వివరించారు. అందుకే స్థానిక ఎన్నికల్లో బీసీలకు 52 శాతం రిజర్వేషన్లు ఇచ్చామని పీసీసీ చీఫ్ తెలిపారు.

మిగతా2లో...

## తెలంగాణ సీఎంను నమ్మొద్దు

- ఆయన వాదన, ప్రచారమంతా అబద్ధం
- కేరళంలో వామపక్ష ప్రభుత్వ అద్భుత పాలన కొనసాగాలి
- ఎల్డీఎఫ్‌ను గెలిపించండి
- కేరళం ఓటర్లకు కల్వకుంట్ల కవిత వీడియో



వివరాలు 2లో

## యూరియాను శాస్త్రీయంగా వాడాలి

యూరియా యాప్ పై హర్షం వ్యక్తం చేసిన రైతులు

అధిక వాడకం వల్ల భూసారం తగ్గిపోతుంది: మంత్రి తుమ్మల



**హైదరాబాద్,ఏప్రిల్ 07 :**దేశంలోనే అధికంగా యూరియా వాడుతున్న రాష్ట్రాలలో తెలంగాణ కూడా ఉందని, ఇది ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతులు యూరియాను అధికంగా వినియోగించవద్దని కోరారు. యూరియాను అధికంగా వాడటం వల్ల, నేల ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు, రానురాను దిగుబడులు కూడా తగ్గుతాయని, చీడ పీడల సమస్యలు


మిగతా2లో...

## తెలంగాణలో మావోయిస్టుల శకం ముగిసింది

కర్రెగట్టుల్లో స్వేచ్ఛగా తిరిగే వెసలుబాటు

మావోయిస్టు అడ్డాల్ఓ అభివృద్ధి పరుగులు

రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి వెల్లడి




**ములుగు,ఏప్రిల్ 07 :**తెలంగాణలో మావోయిస్టుల శకం ముగిసిందని డిజిపి శివధర్ రెడ్డి అన్నారు. ఒకప్పుడు తుపాకుల మోతతో, అశాంతితో నిండిన తెలంగాణ అటవీ ప్రాంతాల్లో


మిగతా2లో...

## శబరిమలలో మహిళల ప్రవేశంపై నిషేధం

9మంది జడ్జిల సుప్రీం విస్తృత ధర్మాసనం విచారణ

ప్రాచీన ఆచారాలు కేవలం మత విశ్వాసాలకు సంబంధించినవే

ఇందులో మహిళల పట్ల వివక్ష లేదని కేంద్రం వాదన



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 07 :** ప్రాచీనకాలం నుంచి కొన సాగుతోన్న సంప్రదా యాలకు అనుగుణంగానే శబరిమల ఆలయంలో మహిళళకు ప్రవేశ నిషేధం విధించారు కానీ.. దీనికి సంబంధించి వివక్ష ఏమీ లేదని కేంద్రం సుప్రీంకోర్టుకు తెలిపింది. మహిళల ప్రవేశాన్ని అనుమతించడ మనేది ఆరాధనా స్వరూపాన్నే మార్చివేస్తుంది. ఆలయ సంప్రదాయాలకు అనుగుణంగా శతాబ్దాలుగా భక్తులు స్వామిని పూజిస్తున్నారని కేంద్రం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వెల్లడించారు. శబరిమల ఆలయంలో మహిళల ప్రవేశానికి సంబంధించి గతంలో వెలువడిన తీర్పును మంగళవారం జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని 9 మంది జడ్జీల ధర్మాసనం సమీక్షిస్తోంది. ఈమేరకు పిటిషన్‌దారుల వాదనలు వింటోంది. దీనికి ముందు కేంద్రం తన వివరణను సమర్పించింది. ఈ అంశం పూర్తిగా మత విశ్వాసాలకు సంబంధించినదని పేర్కొన్నారు. న్యాయ సమీక్షకు అతీతమైందని వాదించారు. శబరిమల ఆలయంలో మహిళల ప్రవేశానికి సంబంధించి ఉన్న ఆంక్షలు కొనసాగించాలని సుప్రీంకోర్టును కోరారు. శబరిమల అయ్యప్ప ఆలయంలోకి 10-50 ఏళ్ల వయసున్న మహిళల ప్రవేశంపై నిషేధాన్ని రద్దు

మిగతా 2లో...

## కాంగ్రెస్‌ది గడీ బేడీల పాలన

● అసైన్డ్ భూములకు పట్టాలివ్వాలి ● అరెస్టులతో పోరాటాన్ని ఆపలేరు : మాజీ మంత్రి, ఎమ్మెల్యే టి.హరీశ్‌రావు ● పరిగి వెళ్తుండగా అప్పా జంక్షన్ వద్ద బీఆర్ఎస్ నేతల అరెస్ట్ ● కొద్దిసేపు హైడ్రామా, శంషాబాద్ పీఎస్‌కు తరలింపు



**గండిపేట,ఏప్రిల్ 07 :** రేవంత్‌రెడ్డి పాలన అంటే గడీ, బేడీల పాలన అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే టి.హరీశ్ రావు విమర్శించారు. పేదల భూములపై రాబందులా రేవంత్‌రెడ్డి వాలుతున్నాడని విమర్శించారు. దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాలకు చెందిన అసైన్డ్ భూములకు పట్టాలివ్వాల్సింది పోయి గుంజుకుంటా రా? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అరెస్టులతో పోరాటాన్ని ఆపలేరని స్పష్టం చేశారు. వికారాబాద్ జిల్లా పరిగి మండలంలో ఇండిస్ట్రీయల్ కారిడార్‌లో భాగంగా భూములు కోల్పోతున్న రాపోలు, కాడ్లాపూర్ రైతులను పరామర్శించడానికి బీఆర్ఎస్ నేతలు మంగళవారం ఉదయం కోకాపేటలోని హరీశ్‌రావు

మిగతా2లో...

## అడ్డదారుల్లో ధాన్యాన్ని తరలిస్తే ఉపేక్షించం

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరిక



2లో

# తెలంగాణలో మావోయిస్టుల శకం ముగిసింది

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పుడు శాంతి గీతం వినిపిస్తోంది. దశాబ్దాల కాలంగా మావోయిస్టులకు అడ్డాగా ఉన్న ప్రాంతాల్లో ఇప్పుడు అభివృద్ధి పరుగులు తీస్తోంది. తెలంగాణలో మావోయిజం పూర్తిగా అంతరించిందని రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి అధికారికంగా ప్రకటించారు. 'ఫేస్ టు ఫేస్' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, కర్రెగుట్టల వంటి మారుమూల ప్రాంతాల్లో మారుతున్న పరిస్థితులను వివరించారు. ఒకప్పుడు దట్టమైన అడవుల్లో సమాంతర ప్రభుత్వాన్ని నడిపిన మావోయిస్టుల ఉనికి ఇప్పుడు తెలంగాణలో లేదని డీజీపీ స్పష్టం చేశారు. ఆపరేషన్ కగార్ విజయవంతం కావడంతో పాటు, కీలక నాయకత్వం , సైన్యాధ్యక్షులు సైతం బయటకు రావడంతో ఆ వ్యవస్థ పూర్తిగా కొలాప్స్ అయిందని ఆయన పేర్కొన్నారు.

ఇప్పుడు ఈ ప్రాంతాలు నక్సల్ రహిత జోన్లుగా మారాయని, ప్రజలు స్వేచ్ఛగా తిరుగుతున్నారని తెలిపారు. గతంలో కనీస సౌకర్యాలు లేకపోవడమే నక్సలిజం పెరగడానికి ప్రధాన కారణమని గుర్తించిన ప్రభుత్వం, ఇప్పుడు ఆ లోటును భర్తీ చేస్తోంది. బాహ్య ప్రపంచంతో సంబంధం లేని కర్రెగుట్టల వంటి ప్రాంతాలకు ఇప్పుడు బిటి రోడ్ల నిర్మాణం జరుగుతోంది. దీనివల్ల ఆదివాసీలకు రవాణా సౌకర్యం మెరుగుపడింది. అత్యవసర సమయాల్లో ఆసుపత్రికి వెళ్లడానికి గ్రామస్తుల కోసం ప్రభుత్వం ఒక ఆటో , టూ వీలర్‌ను కమ్యూనిటీ వాహనాలుగా అంద జేసింది. గతంలో 12-13 కిలోమీటర్లు కాలినడకన వెళ్లాల్సిన దుస్థితి ఇప్పుడు తొలగిపోయింది. ఇప్పటికీ విద్యుత్ సౌకర్యం లేని మారుమూల ఇళ్లకు సోలార్ కందిళ్లను పంపిణీ చేయడం ద్వారా ప్రభుత్వం చీకట్లన ు తొలగిస్తోంది. కనీసం ఆధార్ కార్డులు, ఓటు హక్కు వంటి కనీస గుర్తింపు కూడా లేని ఆదివాసీలకు ఇప్పు డు అన్ని ప్రభుత్వ ఫలాలను అందించడమే లక్ష్యంగా పోలీస్ బాస్ స్వయంగా క్షేత్రస్థాయిలో పర్య టించారు. ఈ ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దే అవకాశం ఉందని, అటవీ వనరులను కాపా డుకుం టూనే అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తామని డీజీపీ భరోసా ఇచ్చారు. తుపాకీ గొట్టం ద్వారా కాకుం డా, అభివృద్ధి ద్వారానే మార్పు సాధ్యమని తెలంగాణ ప్రభు త్వం నిరూపిస్తోంది. కర్రెగుట్టల వంటి ప్రాంతాల్లో వేసి న రోడ్లు కేవలం రవాణా కోసమే కాదు, ఆ ప్రజల ఉ జ్వ ల భవిష్యత్తుకోసంవేసిన బాటలు అని చెప్పవచ్చున్నారు.

# శబరిమలలో మహిళల ప్రవేశంపై నిషేధం

(మొదటి పేజీ తరువాయి)

చేస్తూ 2018లో సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పు ఇచ్చింది. అయితే ఈ తీర్పుపై పలు రివ్యూ పిటిషన్లు దాఖలయ్యాయి.ఈ క్రమంలోనే 9 మంది సభ్యుల విస్తృత ధర్మాసనం ఈ కేసును విచారిస్తోంది. శబరిమల ఆలయంలో మహిళల ఎంట్రీ అంశంపై ఇవాళ సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్నది. 9 మంది సభ్యుల ధర్మాసనం విభిన్న కోణాల్లో ఈ అంశాన్ని విచారిస్తున్నది. సుప్రీం ధర్మాసనంలో సీజేఐ సూర్యకాంత్‌తో పాటు జస్టిస్ బీవీ నాగరత్న, ఎంఎం సుందరేశ్, అషానుద్దిన్ అమానుల్లా, అరవింద్ కుమార్, ఆగస్టిన్ జార్జ్ మాసి, ప్రసన్న బి వర్లే, ఆర్ మహాదేవన్, జోయ్‌మాల్యా బాగ్చీ ఉన్నారు. 10 నుంచి 50 ఏళ్ల వయసున్న మహిళలకు శబరిమల ఆలయంలోకి ప్రవేశం లేదన్న అంశంతో పాటు మరికొన్ని అంశాలను సుప్రీంకోర్టు పరిశీలిస్తున్నది. అయితే సుప్రీం ధర్మాసనం ముందు కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేసింది. కేరళలోని శబరిమల ఆలయంలోకి మహిళల ప్రవేశం విషయంలో ఉన్న నిబంధనలను కేంద్ర ప్రభుత్వ సమర్థించింది. అయితే ఆ అంశం మత విశ్వాసాలకు చెందుతుందని, మతం పరిధిలోకి వస్తుందని, జుడిషియల్ పరిధిలోకి ఇది రాదని ప్రభుత్వం చెప్పింది. కేంద్రం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తన వాదనలు వినిపించారు. ఏదైనా అశాస్త్రీయ విధానం ఉంటే, దాన్ని శాసనాల ద్వారా పరిష్కరించుకోవచ్చు అన్నారు. ప్రతి మతపరమైన విధానాన్ని గౌరవించాలని, ప్రతి అంశాన్ని హుందాతనానికి, శరీర స్వేచ్ఛకు ఆపాదించలేమన్నారు. మసీదుకు వెళ్లినా, గురుద్వారకు వెళ్లినా.. ముఖాన్ని కప్పుకోవాల్సి వస్తుందని, అప్పుడు నా గౌరవాన్ని, హక్కును లాక్కున్నారని అనలేమని తుషార్ మెహతా చెప్పారు.

# కాంగ్రెస్‌ది గడీ బేడీల పాలన

(మొదటి పేజీ తరువాయి)

ఇంటి నుంచి బయలుదేరారు. అయితే అక్కడ బీఆర్ఎస్ నేతలను పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. అయినా మాజీ మంత్రులు పి.సబితారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావుతోపాటు పలువురు పరిగి బయలుదేరగా.. రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ పరిధిలోని అప్పా జంక్షన్ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. అక్కడి నుంచి ఎక్కడికి తరలిస్తున్నారో తెలియకపోవడంతో బీఆర్ఎస్ నేతలు పోలీసుల కాన్వారుని ఫాలో అయ్యారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నేతలను శంషాబాద్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సాయంత్రం సొంత పుచీకత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా కోకాపేట, శంషాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. రాష్ట్రంలో ఏడో గ్యారంటీగా ప్రజాస్వామ్యమని గొప్పగా చెప్పుకునే సీఎం ఏడో గ్యారంటీ ఎక్కడీ అని ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ నాయకులు, ప్రతిపక్ష నాయకులు పోరాటం చేస్తుంటే పోలీసులను పెట్టి దౌర్జన్యంగా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ప్రజా సమస్యల గురించి మాట్లాడితే అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేశారనీ, ఇప్పుడు రైతులను కలవకుండా నిర్బంధాలు పెడుతున్నా రని ఆగ్రహం వ్యక్తం చేశారు. పంట భూములను లాక్కొని పరిశ్రమలు ఏర్పాటు చేయడం ఏమిటనీ ప్రశ్నించారు. రైతులతో మాట్లాడటానికి, వారికి భరోసా కల్పించడానికి వెళు ంటే మార్గమధ్యలో అరెస్టు చేశారని తెలిపారు. రేవంత్‌రెడ్డి దౌర్జన్యాలను ఎదుర్కొంటామని, అరెస్టులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. రెండు, మూడు పంటలు పండే భూముల్లో చేపట్టిన బలవంతపు భూసేకరణ వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నోటిఫికేషన్ వెనక్కి తీసుకునే వరకూ తమ పార్టీ రైతుల తరపున పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. వికారాబాద్ జిల్లా సీఎం రేవంత్‌రెడ్డి, స్పీకర్ ఇలాక అని, అక్కడ పచ్చని వ్యవసాయ భూములను గుంజుకోవడం దారుణమని అన్నారు. అధికారంలోకి రాకముందు పోడు భూములకు, అసైన్ భూములకు పట్టాలిస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి.. ప్రజా పాలన పేరుతో పేదల భూములను లాక్కోవడం సరికాదన్నారు. పిచ్చోడి చేతికి రాయి ఇచ్చినట్టు రాష్ట్రంలో సీఎం పాలన సాగుతోందని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీల భూములను వారికి దక్కకుండా చేయడం బాధాకరమన్నారు. కోహెడ వ్యవసాయ మార్కెట్‌కు కేటాయించిన స్థలంలో కాదని మరో చోట మార్కెట్ యార్డు నిర్మిస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. 2016 నుంచి కోర్టులో కేసు ఉన్న స్థలాన్ని మార్కెట్‌యార్డుకు కేటాయించి, ప్రభుత్వ స్థలాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టడం సరికాదని తెలిపారు. కోహెడ మార్కెట్ యార్డు విషయంలో తాము చెప్పిన విషయాన్నే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా ఈ రోజు చెప్పారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల భూములను లాక్కోవడమే పనిగా పెట్టుకుందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పేదల భూములు వారికే దక్కేలా పోరాడుతామని స్పష్టం చేశారు.

# యూరియాను శాస్త్రీయంగా వాడాలి

(మొదటి పేజీ తరువాయి)

పెరుగుతాయని తెలిపారు. ఇప్పుడు పంటల కోతల సమయం వచ్చిందని, రైతులు కోతల అనంతరం వచ్చే పంట వ్యర్థాలను కాల్చవద్దని అన్నారు. పంట వ్యర్థాలను కాల్చడం ద్వారా పర్యావరణం దెబ్బతింటుందని తెలిపారు. ప్రతి మంగళవారం నిర్వహించే రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా.. ఈ రోజు నిర్వహించి రైతునేస్తం కార్యక్రమంలో వ్యవసాయశాఖ మంత్రి సచివాలయం నుండి హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో ముఖాముఖి మాట్లాడిన మంత్రిగారు.. యూరియా యాప్ మరియు యూరియా వినియోగం వంటి అంశాలపై రైతుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రైతునేస్తం కార్యక్రమంలో రైతులు అధికంగా పాల్గొనేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతుల సందేహాలను నివృత్తి చేయడంతో పాటు, రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని తెలిపారు. యూరియా యాప్ పై రైతుల అభిప్రాయాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. యూరియా యాప్ తో లైన్లలో నిలబడే బాధ తప్పిందని, ఇంట్లో నుంచే యూరియాను బుక్ చేసుకోని, ఉచిత సమయంలో తెచ్చుకునేందుకు వీలు కలిగిందని, దీంతో సమయం వృథా కాకుండా ఉందని రైతులు యూరియా యాప్ ని కొనియాడారు. భవిష్యత్తులో కూడా యూరియా యాప్ తోనే యూరియా అమ్మకాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని రైతులు కోరారు. రైతుల అభిప్రాయాలను పరిగణలోనికి తీసుకొని, రైతుల అభిప్రాయాల మేరకే ఈ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని మంత్రిగారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అధిక యూరియా వాడకం ద్వారా వచ్చే అనర్థాలను రైతులకు మంత్రి వివరించారు. రైతులు తాము పండించే అన్ని పంటలలో పామాయిల్ పంటను కూడా వేయవచ్చని, పామాయిల్ పంటను వేసి కూడా వరి, పత్తి, మొక్కజొన్న లాంటి పంటలు పండించుకోవచ్చని రైతులకు వివరించారు. రైతులందరు పామాయిల్ పంటను వేసినట్లయితే స్థిరమైన అధిక ఆదాయం పొందే వీలుంటుందని అన్నారు. సచివాలయంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ మరియు కౌన్సిలర్లు, సర్పంచ్ లు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుగారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా హుజురాబాద్ ప్రతిపాదించిన డంపింగ్ యార్డు పనులను నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ పాల్గొన్నారు.

# అడ్డదారుల్లో ధాన్యాన్ని తరలిస్తే ఉపేక్షించం

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరిక

**సూర్యాపేట,ఏప్రిల్ 07:** అడ్డదారుల్లో ధాన్యాన్ని తరలిస్తే ఉపేక్షించేది లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. రాష్ట్ర సరిహద్దుల్లో ధాన్యం ఎగుమతులు, దిగుమతులపై కట్టుదిట్టమైన నిఘా ఉంచామని స్పష్టం చేశారు. ఈ రబీ సీజన్‌లో 148 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి ఉందని తెలిపారు. 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు తమ ప్రభుత్వం సన్నద్ధమైందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 8,251 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని చెప్పారు. అందుబాటులో 16 కోట్ల గన్నీ బ్యాగులు ఉన్నాయని తెలిపారు. అంతకుముందు హుజూర్ నగర్ రామస్వామి గట్టు సమీపంలో ఐటీ కాలేజీతో పాటు మోడల్ కాలనీ పనులను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పరిశీలించారు. హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో 116 ఎకరాల్లో నిర్మిస్తున్న 2,160 సింగిల్ బెడ్‌రూమ్ ఇళ్ల మోడల్ కాలనీ రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తాయని చెప్పుకొచ్చారు. కాలనీ నిర్మాణానికి రూ.125 కోట్లు ఖర్చు, అదనంగా రూ.20 కోట్లు మంజూరయ్యాయని వెల్లడించారు. లబ్దిదారుల ఎంపిక పూర్తిగా పారదర్శకంగా జరుగుతుందని, ఎలాంటి పైరవీలకు అవకాశం ఉండదని స్పష్టం చేశారు. జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే నేరుగా ఫిర్యాదు చేయాలని సూచించారు. మొదటి విడతలో 1500 మంది లబ్దిదారులను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఏప్రిల్ నెలాఖరులో మోడల్ కాలనీ ప్రారంభోత్సవం జరుగుతోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.



# వచ్చే మూడ్రోజులు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

వాతావరణంతో పాటు ఎడతెరిపి లేకుండా వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయి. ఇక తెలంగాణలోనూ పలు జిల్లాల్లో వర్షాలు పడనున్నాయి. భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉండగా, సూర్యపేట, వరంగల్, జనగామ, సిద్దిపేట జిల్లాల్లో మోస్తరు వర్షాలు పడే సూచనలు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. పిడుగులు పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఉరుములు, మెరుపులు ఉన్న సమయంలో బహిరంగ ప్రదేశాల్లో తిరగకూడదని సూచించారు. రైతులు, ప్రయాణికులు సైతం వాతావరణ పరిస్థితులను గమనించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. పిడుగులు తాటి చెట్లు, విద్యుత్ స్తంభాల మీద ఎకువగా పడుతుంటాయి. కాబట్టి వర్షం పడుతున్న సమయంలో విద్యుత్ తీగల కింద, ట్రాన్స్ ఫార్మర్ సమీపంలో ఉండకూడదు. ఒక్కోసారి పిడుగు పడ్డ ప్రదేశంలోనే మరోసారి పడే అవకాశం ఉంటుంది. కాబట్టి ఆ ప్రాంతానికి వెళ్లకూడదు. వర్ష సూచన ఉన్నప్పుడు గొడుగులపై ఇనుప బోర్డులు, కెమెరాలు, సెల్‌ఫోన్లు దగ్గర ఉంచుకోక పోవడం చాలా మంచిది. పశువులను గుడిసెలు, కొట్టాలు, షెడ్లలో కట్టివేయాలి. చెట్ల కింద ఉంచొద్దు. ఉరుములు, మెరుపులతో వర్షం పడినప్పుడు రైతులు పొలాల వద్ద ఉండకూడదు.

# ఇరాన్ నాగరికత అంతమై పోవడం ఖాయం

**వాషింగ్టన్,ఏప్రిల్ 07 :** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి ఇరాన్‌కు తీవ్ర హెచ్చరికలు చేశారు. ఇరాన్ నాగరికత మొత్తం నేటి రాత్రితో అంతమైపోతుందని అన్నారు. దానిని మళ్లీ ఎప్పటికీ పునరుద్ధరించలేరని 'ట్రూత్ సోషల్' వేదికగా పోస్టు పెట్టారు. ఇరాన్‌లో 47 ఏళ్లుగా ఉన్న అవినీతి, అరాచక పాలన అంతం కానుందని.. ప్రపంచ చరిత్రలో ఈ రాత్రి ఓ మైలురాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఆ దేశాన్ని తుడిచిపెట్టడం నిజానికి తనకు ఇష్టం లేదని.. కానీ ఆ విధంగా చేయక తప్పట్లేదని పేర్కొన్నారు. అయితే, ఇరాన్‌లో కొత్త, తెలివైన నాయకత్వం వచ్చిందని, దాని వల్ల అద్భుతాలు జరిగే అవకాశం కూడా ఉందన్నారు.మరికొన్ని గంటల్లో ఇరాన్ హర్మూజ్‌ను తెరవకపోతే ఆ దేశంలోని ఇరాన్‌లో వంతెనలు, విద్యుత్ కేంద్రాలను లక్ష్యం చేసుకుంటామని సోమవారం ట్రంప్ హెచ్చరించిన విషయం తెలిసిందే. అయినప్పటికీ అమెరికా ప్రతిపాదనలను ఇరాన్ తిరస్కరించడంతో.. ట్రంప్ తాజాగా మరోసారి హెచ్చరికలు చేశారు.

# ఆ లెక్కలతో మాకు సంబంధం లేదు

(మొదటి పేజీ తరువాయి)

తెలిసిందే. దీనిపై మళ్లీ సీఎం రేవంత్‌రెడ్డి మరో లేఖ రాసారు. అనేక రాష్ట్రాల సీఎంలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఈడీ, సీబీఐలతో వేధిస్తున్నదనీ, కానీ కేరళం సీఎం జోలికి వెళ్లట్లేదంటూ పినరయి విజయన్ ప్రభుత్వ నిజాయితీని శంకిస్తూ ఆ లేఖలో రాసుకొచ్చారు. కేరళంలో పంచాయతీరాజ్ వ్యవస్థ విజయానికి కాంగ్రెస్ ముఖ్యమంత్రులు కరుణాకరన్, ఉమెన్ చాందీల కృషే కారణమంటూ ఆ క్రెడిట్‌ను తమపార్టీ ఖాతాలో వేసుకొనే ప్రయత్నం చేశారు.కేరళంలో ఉపాధి లేక యువత విదేశాలకు వెళ్తున్నారని విమర్శించిన ఆయన, విదేశీ మారకద్రవ్యం రూపంలో దేశానికి వస్తున్న సంపదను విస్మరించే ప్రయత్నం చేశారు. తెలంగాణలో మాదిరే అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, ఉద్యోగ నియామకాలు, స్వీయ ఉపాధి అవకాశాలను మెరుగుపర్చడం వంటివి కేరళంలో అమలు చేస్తామని చెప్పుకొచ్చారు. అయితే సీఎం రేవంత్‌రెడ్డిది అబద్ధాలతో కూడిన వితండవాదం అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వీడియో సందేశం విడుదల చేసిన విషయం తెలిసిందే.

# ముగిసిన ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

రిపోర్టును విడుదల చేసింది. సీపీఐ(ఎం) నేతృత్వంలోని ఎల్డీఎఫ్ గత దశాబ్ద కాలంగా కేరళంలో అధికారంలో ఉన్న విషయం తెలిసిందే. 2021 ఎన్నికలలో ఎల్డీఎఫ్ 99 స్థానాలలో విజయం సాధించి వరుసగా రెండోసారి అధికారాన్ని చేపట్టింది. 1977 తర్వాత ఆ రాష్ట్రంలో ఏ పార్టీ లేదా కూటమి వరుసగా రెండుసార్లు విజయం సాధించడం అదే మొదటిసారి. కాగా అసోంలో 126, కేరళంలో 140, పాండిచ్చేరిలో 30 స్థానాలకు ఎన్నికలు జరుగుతాయి. అసోంలో బీజేపీ, కాంగ్రెస్ మధ్య ముఖాముఖి పోటీ జరుగుతోంది. 2021 ఎన్నికలలో ఆ రాష్ట్రంలో బీజేపీ విజయం సాధించింది. ప్రచారం ముగుస్తుండడంతో వివిధ పార్టీలకు చెందిన అగ్రనేతలు ఓటర్లను ఆకట్టుకునేందుకు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. తమిళనాడులో ఈ నెల 23న ఒకే విడతలో శాసనసభ ఎన్నికలు జరగబోతున్నాయి. పశ్చిమబెంగాల్‌లో ఈ నెల 23, 29 తేదీలలో రెండు దశలుగా పోలింగ్ జరుగుతుంది. అన్ని రాష్ట్రాలలోనూ వచ్చే నెల 4న ఓట్ల లెక్కింపు జరిపి ఫలితాలు ప్రకటిస్తారు.

# కాంగ్రెస్ కోసం సైనికుల్లా పనిచేయాలి

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి రేషన్ కార్డు మంజూరు చేశామని టీ పీసీసీ చీఫ్ చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ళు, సన్న బియ్యం, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే చెందుతుందన్నారు. పార్టీ అగ్రనేత సోనియాగాంధీ ఇచ్చిన మాట ప్రకారం.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని గుర్తు చేశారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసమే తెలంగాణ వచ్చిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలలో ఎన్ని నిధులు ఇచ్చారు? ఎన్ని నియామకాలు చేశారు? అంటూ ఆ పార్టీ నేతలకు టీ పీసీసీ చీఫ్ సూటిగా ప్రశ్నలు సంధించారు.బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 8 లక్షల కోట్లు అప్పులు చేసి పోయిందని.. ఆ అప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం తీర్చుస్తుందని ఆయన తెలిపారు. ఇచ్చిన హామీలను సైతం కాంగ్రెస్ పార్టీ నెరవేర్చుకుంటూ ముందుకు వెళ్తుందన్నారు. ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే వంశీకృష్ణ, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు రాజేశ్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి సావర్కర్, కార్యదర్శి వంశీ చంద్ రెడ్డితోపాటు పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ సీఎంను నమ్మొద్దు

**హైదరాబాద్, ఏప్రిల్ 07 :**తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న వాదన, ప్రచారమంతా అబద్ధమనీ, ఆయన పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ జాగతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కేరళం ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం ఎక్స్ వేదికగా ఆమె ఇంగ్లీషులో వీడియో సందేశాన్ని విడుదల చేశారు. కేరళం సీఎం విజయన్ నేతత్వంలోని వామపక్ష ప్రభుత్వ పాలన అద్భుతంగా ఉందనీ, ఆ పాలనను కొనసాగించేలా ఎల్డీఎఫ్‌కు, విజయన్‌కు ఓటు వేయాలని ఆమె కోరారు. తెలంగాణలో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప మరేదీ అమలు చేయలేదని గుర్తుచేశారు. కాంగ్రెస్ కేరళం ప్రజల్ని మోసం చేస్తుందన్నారు. తెలంగాణలో హామీలిచ్చారే తప్ప, ఉద్యోగాలు, రైతులకు బోనస్, వద్ధులకు పింఛన్, బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వలేదని వివరించారు. తెలంగాణలో కాంగ్రెస్ చరిత్ర అంతా అవినీతి, మోసంతో కూడుకుని ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణను ఏటీఎం సెంటర్‌గా మార్చుకుందనీ, ఇక్కడి అవినీతి సొమ్ముతో రేవంత్‌రెడ్డి కేరళం వస్తున్నారని విమర్శించారు. "స్వేచ్ఛాయుతమైన ఆలోచనలు బతకాలి. లెఫ్ట్ ప్రభుత్వం కొనసాగాలి. విజయన్ పాలన అద్భుతంగా ఉంది. తెలంగాణ సీఎంను నమ్మొద్దు. ఆయన వాదన, ప్రచారమంతా అబద్ధమే. లెఫ్ట్‌కు, విజయన్ కు ఓటు వేయండి" అని కవిత కేరళం ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. త్వరలో తెలంగాణలో నూతన రాజకీయ పార్టీని ప్రారంభిస్తున్నట్టు ఆమె ప్రకటించారు.

## అక్రమ పట్టాలను రద్దు చేసి అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి: రాపర్తి సోమయ్య



**తెలుగు గళం న్యూస్ జఫర్ఘడ్ ఏప్రిల్ 07**

జనగామ జిల్లా జఫర్‌గడ్ మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 192లో ఉన్న దేవాదాయ భూమిపై అక్రమంగా జారీ చేసిన పట్టాదార్ పాస్ పుస్తకాలను తక్షణమే రద్దు చేసి, సంబంధిత వ్యక్తులు మరియు అధికారులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు రాపర్తి సోమయ్య డిమాండ్ చేశారు.మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ మరియు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరికి సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ, సర్వే నెంబర్ 192లోని 3 ఎకరాల 35 గుంటల భూమి బైరాగి హనుమాన్ దేవస్థానానికి చెందిన ఎండోమెంట్ భూమి అని తెలిపారు. అయితే, ఈ భూమికి సంబంధం లేని వ్యక్తులు అక్రమంగా పట్టాలు పొందారని ఆరోపించారు.గతంలో జిల్లా కలెక్టర్లు ఈ అక్రమ పట్టాలను రద్దు చేసినప్పటికీ, మళ్లీ ప్రైవేట్ వ్యక్తులు పట్టాలు పొందడం జరిగిందని అన్నారు.తెలంగాణ హిందూ పబ్లిక్ ఎండోమెంట్స్ చట్టం, 1987 ప్రకారం దేవాదాయ భూములను ఎటువంటి వ్యక్తులకు బదిలీ చేయరాదని గుర్తుచేశారు.అక్రమంగా పొందిన పట్టాదార్ పాస్ పుస్తకాలను వెంటనే రద్దు చేసి, సంబంధిత పేర్లను రెవెన్యూ రికార్డుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో ప్రమేయం ఉన్న రెవెన్యూ అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, అక్రమంగా పట్టాలు పొందిన వ్యక్తులు ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉంటే వారిపై సస్పెన్షన్, పెన్షన్ నిలిపివేత వంటి చర్యలు తీసుకోవాలని కోరారు.దేవాదాయ భూమిని ఎండోమెంట్ శాఖ మరియు ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుని, బైరాగి హనుమాన్ దేవాలయ ఆస్తులను రక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయంపై ఎమ్మెల్యే కడియం శ్రీహరి సానుకూలంగా స్పందిస్తూ, అక్రమ పట్టాలను రద్దు చేసి దేవాదాయ భూమిని కాపాడేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గుండెబోయిన రాజు, మండల నాయకులు కాట సుధాకర్, ఉపసర్పంచ్ ముక్కెర గంగరాజు, నక్క యాకయ్య, ఎస్.కె. ఇక్బాల్, కాట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.ం


## కళ్యాణ లక్ష్మి - షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీలో పాల్గొన్న మంచాల ఎల్లయ్య



**తెలుగు గళం న్యూస్ జఫర్ఘడ్ ఏప్రిల్ 07** జనగామ జిల్లా జఫర్ గడ్ మండల కేంద్రంలోని రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎం రిలీఫ్ ఫండ్) చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఆయనతో కలిసి స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అండగా నిలుస్తున్నాయని, ముఖ్యంగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలు ఆర్థికంగా బలహీన వర్గాలకు ఎంతో సహాయపడుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్, ఎంపీడీవో, వివిధ గ్రామాల సర్పంచులు, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ కు గౌరవ డాక్టరేట్ ప్రధానం

- శుభాకాంక్షలు తెలిపిన ఐఎన్టీయూసీ నేత తీగల క్రాంతి కుమార్




**సత్తుపల్లి,ఆర్ సి,ఏప్రియల్07(తెలుగుగళం)న్యూస్:** తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ , ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కు గౌరవ డాక్టరేట్ ఇచ్చిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ఐఎన్టీయూసీ నేత తీగల క్రాంతి కుమార్. కార్మిక రంగంలో జనక్ ప్రసాద్ చేసిన సేవలకు గుర్తింపుగా న్యూఢిల్లీలో జిహెచ్ఆర్టి ఇండియా , వెబ్బిక్ యూనివర్సిటీల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కేంద్రమంత్రి పాల్గొని డాక్టరేట్ పట్టాను జనక్ ప్రసాద్ కు అందజేశారు. క్రాంతి కుమార్ మాట్లాడుతూ దశాబ్దాలుగా కార్మిక రంగంలో ట్రేడ్ యూనియన్ నాయకుడిగా , శాశ్వత వేజ్ బోర్డ్ సభ్యుడిగా , కార్మికుల హక్కుల పరిరక్షణకు , సంక్షేమానికి విశేష కృషి చేస్తూ , కార్మికుల సమస్యలు , జీతభత్యాలు , సంక్షేమ పథకాలు , కార్మిక చట్టాలపై అపారమైన అనుభవం కలిగిన జనక్ ప్రసాద్ కు డాక్టరేట్ గౌరవం లభించడం ఐఎన్టీయూఎస్ తో పాటు దేశవ్యాప్తంగా ఉన్న బొగ్గు గని కార్మికులందరికీ గర్వించదగిన విషయమని తెలుపుతూ సత్తుపల్లి ఐఎన్టియుసి నాయకులు , కార్యకర్తలు , ఉద్యోగులు డి.ఎల్.ఆర్ కార్మికులందరూ హర్షం వ్యక్తం చేశారు.

## పూలే--అంబేడ్కర్ జన జాతరను జయప్రదం చేయాలి: కేవిపిఎస్ పిలుపు




**తెలుగు గళం న్యూస్ నల్లగొండ ఏప్రిల్ 07**

ఏప్రిల్ మాసంలో మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా ఏప్రిల్ 19న నిర్వహించనున్న పూలే--అంబేడ్కర్ జన జాతరను జయప్రదం చేయాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవిపిఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున పిలుపునిచ్చారు.మంగళవారం స్థానిక దొడ్డి కొమరయ్య భవనంలో జన జాతరకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహనీయుల ఆశయాల సాధన కోసం కేవిపిఎస్ నిరంతరం కృషి చేస్తోందన్నారు. కుల వివక్ష, అంటరానితనం నిర్మూలించి సమాజంలో సమానత్వ భావనను పెంపొందించడం అత్యవసరమని పేర్కొన్నారు. కులం, మతం ఆధారంగా సమాజాన్ని విభజించడం సరైన పద్ధతి కాదని స్పష్టం చేశారు.దళితుల సమగ్ర అభివృద్ధి కోసం కేవిపిఎస్ అనేక ఉద్యమాలు చేపట్టిందని తెలిపారు. జస్టిస్ పున్నయ్య కమిషన్, ఎస్సీ--ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం అమలు, స్మశానవాటికల భూముల కేటాయింపు వంటి అంశాల్లో సంస్థ విజయాలు సాధించిందన్నారు.ఇంకా పలు డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. దళిత నిరుద్యోగుల కోసం ఎస్సీ స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేయాలని, ప్రతి గ్రామంలో కమ్యూనిటీ హాల్స్ నిర్మించాలని, దాడుల బాధితులకు పరిహారం వెంటనే చెల్లించాలని కోరారు. అలాగే సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ బిల్లులను ప్రతి నెల గ్రీన్ ఛానల్ ద్వారా విడుదల చేయాలని, హాస్టల్‌లకు పక్కా భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు.ఈ సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో ఉద్యమాలు కొనసాగిస్తామని తెలిపారు.పూలే--అంబేడ్కర్ ఆశయాల సాధన కోసం ఏప్రిల్ 19న నల్లగొండ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవనంలో ఉదయం 11 గంటలకు ఆట--పాట--మాట కార్యక్రమాలతో జన జాతర నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కేవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను, రాష్ట్ర కమిటీ సభ్యుడు రెమిడాల పరుషరాములు, జిల్లా సహాయ కార్యదర్శులు గాదె నరసింహ, బొల్లు రవీందర్, శ్రీరాములు, వెంకన్న, మణికుమార్, సైదులు, బాలస్వామి, సంజీవ, రమేష్, నరసింహ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజానాట్యమండలి నల్లగొండ జిల్లా 8వ మహాసభలు ఘనంగా నిర్వహణ











**తెలుగు గళం న్యూస్ నల్గొండ ఏప్రిల్ 07**

నల్లగొండ జిల్లా కేంద్రంలో ప్రజానాట్యమండలి 8వ మహాసభలు ఘనంగా నిర్వహించబడ్డాయి.మహాసభల సందర్భంగా గడియారం సెంటర్ నుండి టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయం వరకు కళాకారులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ప్రజానాట్యమండలి కళాకారులు ఉత్సాహంగా పాల్గొని ఆకట్టుకునే సాంస్కృతిక ప్రదర్శనలు అందించారు.అనంతరం టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన మహాసభలు జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి ఆధ్వర్యంలో, జిల్లా కార్యదర్శులు ఆమనగంటి ఐలయ్య, చింతల విజయల సమక్షంలో నిర్వహించారు.ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్ట నరసింహ మాట్లాడుతూ, “ప్రజానాట్యమండలి కళ కోసం కాదు, కళ ప్రగతి కోసం అనే నినాదంతో దశాబ్దాలుగా ప్రజా చైతన్యానికి అంకితమై పని చేస్తోంది. వీధి నాటకాలను పోరాట ఆయుధంగా మలుచుకొని ప్రజల్లో చైతన్యం నింపుతోంది” అని అన్నారు.సామాజిక మార్పుకు చైతన్యం అత్యవసరమని, అదే పురోగతికి మార్గమని ఆయన పేర్కొన్నారు.ప్రజానాట్యమండలి 82 సంవత్సరాలుగా ప్రజల జీవితంలో విడదీయరాని భాగంగా నిలిచి, శ్రామిక వర్గాల సమస్యలను కళారూపాల్లో ప్రతిబింబిస్తోందని తెలిపారు.ప్రపంచీకరణ ప్రభావంతో జానపద కళలు క్షీణిస్తున్నాయని, మానవ సంబంధాలు దెబ్బతింటున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ సాయుధ పోరాట వారసత్వాన్ని కలిగిన నల్లగొండ జిల్లాలో ఈ మహాసభలు జరగడం గర్వకారణమని అన్నారు.ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో జానపద కళాకారులకు ప్రభుత్వ పథకాలు పూర్తిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. సారథి కళాకారుల మాదిరిగా పెన్షన్లు, ఉద్యోగాలు కల్పించాలని కోరారు.అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారెంటీలను అమలు చేయాలని, ఇళ్ల స్థలాలు, బస్ పాసులు, రైలు పాసులు అందించాలని కోరారు. నల్లగొండ పట్టణంలో హైదరాబాద్ రవీంద్రభారతి తరహాలో మినీ రవీంద్రభారతి ఏర్పాటు చేయాలని కూడా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## షరతులు లేకుండా మొక్కజొన్నలను కొనుగోలు చేయాలి

- సిపిఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్ డిమాండ్





**తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్ 7**

స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌ను మంగళవారం రోజు సిపిఎం బృందం సందర్శించింది. మార్కెట్‌కు మొక్కజొన్న తీసుకువచ్చిన రైతులతో మాట్లాడి వారి సమస్యలను నాయకులు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్ మాట్లాడుతూ, ఆరుగాల కష్టపడి పండించిన మొక్కజొన్నను రైతులు మార్కెట్‌కు తీసుకువస్తే, ఫంగస్ పేరుతో మరియు సన్నాళ్ల పేరుతో మార్క్‌ఫెడ్ అధికారులు కొనుగోలు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల నుంచి మార్కెట్ వరకు ధాన్యం తీసుకురావడంలో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.స్థానిక ఎమ్మెల్యే ఇటీవలే కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినప్పటికీ, మార్కెట్ ఇన్‌చార్జ్ కొనుగోళ్లలో జాప్యం చేస్తున్నారని ఆరోపించారు.మార్కెట్‌లో ఉన్న కొన్ని మొక్కజొన్న రాశులను పరిశీలిస్తే అవి నాణ్యంగా ఉన్నప్పటికీ, ఫంగస్ ఉందని చూపించడం సరైన చర్య కాదన్నారు.మార్కెట్ చైర్మన్ స్వయంగా వచ్చి ధాన్యాన్ని పరిశీలించి, ఎటువంటి షరతులు లేకుండా కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.“రైతును రాజుగా చేస్తామని చెప్పుకునే ప్రభుత్వం, రైతులు ఇబ్బందులు పడుతుంటే చూడడం సరికాదు” అని వ్యాఖ్యానించారు.అలాగే స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకుని మార్కెట్ అధికారులతో మాట్లాడి, మొక్కజొన్న కొనుగోళ్లు సక్రమంగా జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ మరియు ఉన్నతాధికారులు స్పందించి, మార్క్‌ఫెడ్ బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.తక్షణమే మార్కెట్‌కు వచ్చిన మొత్తం మొక్కజొన్నను ఏ షరతులు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ, లేని పక్షంలో రేపు ఉదయం 10 గంటలకు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కత్తుల రాజు, తోడెంగల ఐలయ్య, రైతు సంఘం నాయకులు మంద మొగిలి, నీరటి సంపత్, దాసరి కోరయ్య, కాసు నాగరాజు, సంపత్ మరియు పలువురు రైతులు పాల్గొన్నారు

# అమెరికా--ఇజ్రాయిల్ యుద్ధాన్ని ఆపాలి

**- ప్రపంచ శాంతి నెలకొల్పాలి**
**- వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాల డిమాండ్**






**తెలుగు గళం న్యూస్ వరంగల్ ఏప్రిల్ 07**
ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు కొనసాగిస్తున్న యుద్ధాన్ని తక్షణమే ఆపాలని, ప్రపంచ శాంతిని కాపాడాలని వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ నేపథ్యంలో వరంగల్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు.వరంగల్ రైల్వే స్టేషన్ నుంచి వరంగల్ చౌరస్తా వరకు జరిగిన ఈ మహా ర్యాలీ వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంసిపిఐయు వరంగల్ నగర కార్యదర్శి మాలోత్ సాగర్ అధ్యక్షత వహించారు.ఈ ర్యాలీలో సిపిఐ జిల్లా కార్యదర్శి భాష్మియా, సిపిఎం రాష్ట్ర నాయకుడు మేకల రవి, జిల్లా కమిటీ సభ్యురాలు నలిగంటి రత్నమాల, ఎంసిపిఐయు జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ప్రతినిధి గంగుల దయాకర్, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి అక్కనపల్లి యాదగిరి, ఏఐసిటియు నాయకుడు ముక్కెర రామస్వామి, సిఐటియు జిల్లా కార్యదర్శి ఆరూరి కుమార్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమిరెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పశ్చిమాసియా ప్రాంతంలో నెల రోజులుగా కొనసాగుతున్న యుద్ధం రోజురోజుకీ తీవ్రరూపం దాల్చుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అమాయక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పాఠశాలలు, ఆస్పత్రులు, విమానాశ్రయాలు వంటి ప్రజావసర స్థలాలపై దాడులు జరగడం వల్ల వేలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు.భారత ప్రభుత్వం ఈ యుద్ధంపై స్పష్టమైన వైఖరి తీసుకుని, ప్రపంచ శాంతి కోసం కృషి చేయాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేశారు.యుద్ధ ప్రభావంతో దేశంలో గ్యాస్ కొరత, నిత్యావసర సరుకుల ధరల పెరుగుదల వంటి సమస్యలు తీవ్రంగా పెరుగుతున్నాయని విమర్శించారు.యుద్ధం కొనసాగితే భారతదేశంలో ద్రవ్యోల్బణం పెరిగి ఆర్థిక సంక్షోభం తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు.వెంటనే యుద్ధాన్ని ఆపకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం, సిఐటియు, ఎంసిపిఐయు, విద్యార్థి, యువజన సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కుక్క కాటుకు తెగిపడిన వేలు

**తెలుగు గళం న్యూస్ పర్వతగిరి ఏప్రిల్ 7**



వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన చిరుత సతీష్‌పై పిచ్చి కుక్క దాడి చేయడంతో అతని ఎడమ చేతి ఉంగరం వేలు తెగి కింద పడింది. తీవ్ర నొప్పితో బాధపడుతున్న సతీష్‌ను కుటుంబ సభ్యులు వెంటనే సమీప ఆసుపత్రికి తరలించారు.స్థానికుల సమాచారం ప్రకారం, ఇదే కుక్క ముందు రోజు బూరుగుమల్ల గ్రామంలో ఓ మహిళపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది.దీంతో గ్రామాల్లో భయాందోళనలు నెలకొన్నాయి.గ్రామస్తులు సంబంధిత అధికారులను వెంటనే స్పందించి పిచ్చి కుక్కను పట్టుకోవాలని, ప్రజల భద్రతకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికులకు వేసవి సెలవుల్లో వేతనం ఇవ్వాలి

**- సీఐటీయూ జిల్లా నాయకులు మద్దాల ప్రభాకరరావు**



**ఖమ్మం,ఏప్రియల్07(తెలుగుగళం)న్యూస్:**
మధ్యాహ్న భోజన (వంట) కార్మికులకు వేసవి సెలవుల్లో వేతన ఇవ్వాలని సీఐటీయూ జిల్లా నాయకులు మద్దాల ప్రభాకర్ డిమాండ్ చేశారు.ఖమ్మంజిల్లా మధిర నియోజకవర్గ పరిధిలోని ఎర్రుపాలెం మండల కేంద్రం రామిశెట్టి పుల్లయ్య భవనం నందు సిఐటియు అనుబంధ సంఘం మధ్యాహ్న భోజన కార్మికుల చింతిరాల దేవకరణ అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సదర్భంగా మద్దాల ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన వంట కార్మికులు వేలాది మంది గత 24 సంవత్సరాలుగా అతి తక్కువ వేతనం ఇస్తూ ప్రభుత్వం వెట్టిచాకిరి చేయించుకుంటూ కనీసం వేసవి సెలవుల్లో కూడా వేతన ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారని విమర్శించారు.. సుదీర్ఘ కాలంగా వంట కార్మికుల యొక్క సమస్యలు పరిష్కారంచేటంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆయన విమర్శించారు. అనేక పోరాటాల ఫలితంగా వంట కార్మికులకు వెయ్యి నుండి రెండు వేల వేతనం సాధించుకోవటం జరిగిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడితే వంట కార్మికులకు 10వేల వేతనం ఇస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేసారు. వంట కార్మికులకు సామాజిక భద్రత కల్పించే పిఎఫ్, ఈ.ఎస్.ఐ వంటి సౌకర్యాలు కల్పించాలని, ప్రమాద బీమా పథకం వర్తింప చేయాలని, గతంలో అల్పాహారం చేసిన బిల్లులు, పారితోషిక బకాయిలను సత్వరం చెల్లించాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్నం భోజన వంట కార్మికులకు కోడి గుడ్లను, నిత్యావసర వస్తువులను ప్రభుత్వమే ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో: విజయ,లక్ష్మి, శాంత కుమారి పార్వతి, తదితర కార్మికులు పాల్గొన్నారు.

# వేయి స్తంభాల ఆలయాన్ని సందర్శించిన ఎంపీ కడియం కావ్య

**- ఆలయ పరిసరాల సుందరీకరణకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం**
**- వరంగల్ ఈస్ట్ పరిధిలోని 14 ఆలయాల అభివృద్ధిపై దృష్టి సారించాం**
**- యునెస్కో గుర్తింపు లక్ష్యంగా ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తా-ఎంపి కడియం కావ్య**









**తెలుగు గళం న్యూస్ హనుమకొండ, ఏప్రిల్ 7**
చారిత్రక ప్రాధాన్యం గల వేయి స్తంభాల ఆలయ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం రూ.14.44 కోట్లు మంజూరు చేసిన నేపథ్యంలో వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య ఆలయాన్ని మంగళవారం సందర్శించారు.ఆలయంలో చేపట్టబోయే అభివృద్ధి పనులపై అధికారులతో సమగ్ర సమీక్ష నిర్వహించారు.ముందుగా స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి ఆలయానికి చేరుకున్న ఎంపీకి అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అర్చకులు వేద ఆశీర్వచనాలు అందజేశారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఎంపీ డా. కడియం కావ్య ఆలయ అభివృద్ధికి కేంద్ర నిధులు సాధించడం ఆనందదాయకమని తెలిపారు. కేంద్ర మంత్రులు, పురావస్తు శాఖ అధికారులతో సమన్వయం చేస్తూ పలుమార్లు ప్రతిపాదనలు సమర్పించిన ఫలితంగానే ఈ నిధులు మంజూరైనట్లు పేర్కొన్నారు. ఎలాంటి కృషి చేయకుండానే ఇతర పార్టీలు తామే నిధులు తెచ్చామని ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని విమర్శించారు.మొదట రూ.10 కోట్ల నిధులు కోరగా, చివరకు రూ.14 కోట్లకు పైగా మంజూరు కావడం సంతోషకరమని తెలిపారు.ఈ నిధులను ఆలయ అభివృద్ధి పనులకు పూర్తిగా వినియోగించనున్నట్లు పేర్కొన్నారు. టెండర్ ప్రక్రియను త్వరలో ప్రారంభించి అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని వెల్లడించారు.ఆలయ పరిసరాల సుందరీకరణకు ల్యాండ్‌స్కేపింగ్ చేపడతామని తెలిపారు.అవసరమైతే మరిన్ని నిధులు కూడా సమీకరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.వారసత్వ సంపదను పరిరక్షిస్తూ అభివృద్ధి చేపట్టడం ద్వారా భవిష్యత్తులో యునెస్కో గుర్తింపు సాధించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని పేర్కొన్నారు.వరంగల్ ఈస్ట్ పరిధిలోని సుమారు 14 ఆలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు వెల్లడించారు.పార్కులు, ఆలయాలు, పర్యాటక ప్రాంతాల అభివృద్ధి ద్వారా వరంగల్‌ను అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 25న హైదరాబాద్ మేడ్చల్లో సామాజిక తెలంగాణ ధ్యేయంగా శ్రీ కల్వకుంట్ల కవిత నూతన పార్టీ ఆవిర్భావ కు సంబంధించిన పోస్టర్లు ఆవిష్కరణ






**తెలుగు గళం న్యూస్, ఖమ్మం పట్టణం / ఏప్రిల్ 08, ఖమ్మం జిల్లా :** 2008 లో ప్రారంభమైన తెలంగాణ జాగృతి సంస్థ గత కొన్ని సంవత్సరాలుగా తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ ధ్యేయంగా , తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సంస్థ యొక్క లక్ష్యాలు నిర్దేశించుకుని గత 18 సంవత్సరాలుగా శ్రీమతి కల్వకుంట్ల కవిత నాయకత్వంలో సమర్థవంతంగా నిర్వహిం చబడుతుంది . తెలంగాణ సాధన సమయంలోను , తెలంగాణ జాగృతి యొక్క పోరాటం , ఉద్యమంలో తెలంగాణ జాగృతి పాత్ర అనిర్వచనీయం . నీళ్లు నిధులు నియామకాలు ప్రతిపాదికన సాధించుకున్న తెలంగాణ గత పది సంవత్సరాల్లో అనుకున్న మేర లక్ష్యాలను అందుకోవటంలో వెనకబడ్డదని భావించి , సామాజిక తెలంగాణ ధ్యేయంగా శ్రీమతి కలవకుంట్ల కవిత ఒక కొత్త రాజకీయ పార్టీకి శ్రీకారం చుట్టారు . ఈనెల 25వ తారీకు అందుకు ముహూర్తాన్ని నిర్ణయించడం జరిగింది . ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి జిల్లా , ప్రతి నియోజకవర్గం , ప్రతి మండలం , ప్రతి గ్రామం నుండి అన్ని వర్గాల ప్రజలను , మేధావులనుఎ, విద్యావంతులను , విద్యార్థులను , యువతను , మహిళలను అందరినీ , పార్టీ ఆవిర్భావ సభకి తెలంగాణ జాగృతి పక్షాన ఇదే మా ఆహ్వానం. ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఖమ్మం ప్రెస్ క్లబ్లో జరిగినటువంటి సమావేశంలో, ఈనెల 25న హైదరాబాద్ మేడ్చల్లో, అధ్వయ కన్వెన్షన్ లో జరిగేటువంటి కల్వకుంట్ల కవిత గారి నూతన పార్టీ ఆవిష్కరణ బ్రోచర్ను విడుదల చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు గట్టు కరుణ , జిల్లా ప్రధాన కార్యదర్శి వనం నాగేంద్ర కుమార్ , రాష్ట్ర కార్యదర్శి కిషన్ నాయక్ , ధరావత్ గణేష్ నాయక్ , భూక్య లక్ష్మణ్ నాయక్ , గుగులోత్ నవిన్ నాయక్ పాల్గొన్నారు

# పినరై విజయన్‌ను విమర్శించే నైతిక అర్హత రేవంత్ రెడ్డికి లేదు

**---చెరుపల్లి సీతారాములు, మాజీ ఎమ్మెల్సీ**



**తెలుగు గళం న్యూస్ హైదరాబాద్ ఏప్రిల్ 07**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కేరళ ముఖ్యమంత్రి పినరై విజయన్ ను విమర్శించే నైతిక అర్హత లేదని మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు తీవ్రంగా విమర్శించారు.కేరళ రాష్ట్రం విద్య, వైద్యం, సంక్షేమం వంటి అన్ని రంగాల్లో దేశంలో అగ్రస్థానంలో నిలిచిందని, కుల, మత, ప్రాంతీయ విద్వేషాలకు తావులేకుండా సమానత్వాన్ని పాటిస్తూ అభివృద్ధి సాధించిందన్నారు. ఈ విజయానికి భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా మార్క్సిస్ట్ (సిపిఐ.ఎం) నాయకత్వంలోని ఎల్‌డీఎఫ్ ప్రభుత్వ దూరదృష్టి, ముఖ్యంగా పినరై విజయన్ కృషే కారణమని పేర్కొన్నారు.కేంద్రంలోని భారతీయ జనతాపార్టీ ప్రభుత్వం కేరళ అభివృద్ధికి తగిన నిధులు ఇవ్వకపోయినా, ఎన్నో ఆటంకాలను ఎదుర్కొంటూ ఆ రాష్ట్రాన్ని దేశానికి మోడల్‌గా నిలబెట్టిందన్నారు.అలాంటి ప్రభుత్వాన్ని విమర్శించడం దుర్మార్గమని ఆయన అభిప్రాయపడ్డారు.ఇక తెలంగాణలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలు విషయంలో రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతులకు రైతుబంధు, మహిళలకు రూ.2500 ఆర్థిక సహాయం, పెన్షన్‌ల పెంపు, నిరుద్యోగులకు ఉద్యోగాలు, గృహహీనులకు ఇళ్లు వంటి వాగ్దానాల్లో ఏవి అమలు చేశారో వివరించాలని కోరారు.కేరళలో యువత రాష్ట్రం విడిచి వెళ్లిపోతున్నారని చేసిన విమర్శలు హాస్యాస్పదమని పేర్కొంటూ, తెలంగాణలో యువతకు ఎన్ని ఉద్యోగాలు కల్పించారో చెప్పాలని ప్రశ్నించారు.ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు సమయానికి జీతాలు చెల్లించలేని పరిస్థితి నెలకొన్నదని ఆరోపించారు.అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న వ్యక్తి అవినీతి గురించి మాట్లాడడం సిగ్గుచేటని విమర్శిస్తూ, నిజాయితీతో పాలన సాగిస్తున్న పినరై విజయన్‌పై విమర్శలు చేయడం సమంజసం కాదన్నారు. రాజకీయ అనుభవం తక్కువగా ఉన్న నాయకుడు సీనియర్ నాయకుడిని విమర్శించడం అహంకారానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు.కేరళలో అభివృద్ధి కారణంగానే ప్రజలు వరుసగా ఎల్‌డీఎఫ్ ప్రభుత్వాన్ని గెలిపిస్తున్నారని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి సారించాలి గానీ, ఇతర రాష్ట్రాల అభివృద్ధిపై అనవసర విమర్శలు చేయవద్దని రేవంత్ రెడ్డికి సీతారాములు హెచ్చరించారు.

## తల్లాడలో 108 అంబులెన్స్ తనిఖీలు"






**సత్తుపల్లి,ఆర్ సి,ఏప్రియల్07(తెలుగుగళం)న్యూస్:**సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని తల్లాడ పట్టణంలోని 108 అంబులెన్స్ సేవలను జీవీకే ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సేవా కేంద్రం,హైదరాబాద్ నుండి వచ్చిన పరిశీలకులు ఫకీరు దాస్, వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు.అంబులెన్స్‌లో ఉన్న వైద్య పరికరాల పనితీరు, మందుల నిల్వలు, గడువు తేదీలు, వాటి నిర్వహణ రికార్డులను సవివరంగా పరిశీలించారు. అలాగే సిబ్బంది విధి నిర్వహణను కూడా సమీక్షించారు.ఈ సందర్భంగా తల్లాడ 108 అత్యవసర వైద్య సాంకేతిక నిపుణుడు గొల్లమందల కృష్ణ, వాహన చోదకుడు ముళ్ళపాటి నరసింహారావు, ఖమ్మం జిల్లా 108 నిర్వాహకుడు అవులూరి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.
మూడు జిల్లాలను పర్యవేక్షిస్తున్న కార్యక్రమ నిర్వాహకుడు షేక్ నజీరుద్దీన్ కూడా హాజరై సేవల నాణ్యతపై సూచనలు చేశారు. అత్యవసర సేవలు సమర్థవంతంగా అందించేందుకు అవసరమైన ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని పరిశీలకులు సూచించారు.

## మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు అరెస్టును ఖండించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

**- ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులా ఇదేనా ప్రజాపాలన?**



**తెలుగు గళం న్యూస్ । నర్సంపేట । ఏప్రిల్ 7**
వరంగల్ జిల్లా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు అరెస్టును తీవ్రంగా ఖండించారు. పరిగి నియోజకవర్గంలోని కళాపూర్, రాపోల్ ప్రాంతాల్లో ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో సుమారు 1200 ఎకరాల భూమిని కోల్పోతున్న రైతులను పరామర్శించేందుకు వెళ్తున్న క్రమంలో హరీష్ రావును అరెస్ట్ చేయడం సిగ్గుచేటు చర్య అని విమర్శించారు.ప్రజల ఆస్తులను కాపాడాల్సిన ప్రభుత్వం, ముఖ్యమంత్రి అండతో జరుగుతున్న మైనింగ్ మరియు భూకబ్జాలను అసెంబ్లీలో, మీడియా వేదికగా ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నేతను కోకాపేటలోని నివాసంలో గృహనిర్బంధం చేసి అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు.మార్పు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయడంలో విఫలమై, అధికార దుర్వినియోగంతో ప్రజల భూములను కబ్జా చేస్తోందని ఆరోపించారు.అక్రమ మైనింగ్, భూదందాలను అరికట్టాల్సిన ప్రభుత్వం ప్రశ్నించే ప్రతిపక్షాలను లక్ష్యంగా చేసుకుని అరెస్టులు చేయడం అప్రజాస్వామికమని మండిపడ్డారు.ఇటీవల అదిలాబాద్‌లో అక్రమ అరెస్టులు చేయబోమని చెప్పిన ప్రభుత్వం, నేడు అదే చర్యలకు పాల్పడటం పిరికిపంద చర్యగా అభివర్ణించారు. రైతుల సమస్యలను వెలికితీస్తూ, భూములు కోల్పోతున్న బాధితులకు అండగా నిలుస్తున్న హరీష్ రావును అడ్డుకోవడం తగదన్నారు.రాష్ట్రవ్యాప్తంగా రైతులకు రైతు భరోసా అందకపోవడం, రుణమాఫీ ఆలస్యం, ఎరువుల కొరత వంటి సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోయిన ప్రభుత్వం, ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు నమోదు చేసి అరెస్టులకు పాల్పడుతోందని విమర్శించారు.పోలీసుల శక్తిని ఉపయోగించి ప్రతిపక్షాలను అణచివేయాలనుకోవడం ప్రజాస్వామ్యానికి ముప్పు అని, బీఆర్ఎస్ నాయకులు బెదిరింపులకు భయపడరని, పోరాటాలకు సిద్ధంగా ఉంటారని పెద్ది సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు.

## రాయపోల్ ప్రాథమిక కేంద్రానికి రాష్ట్రస్థాయి అవార్డు.



**రాయపోల్, ఏప్రిల్ 07 :** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా రాయపోల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రాష్ట్రస్థాయి అవార్డు లభించింది. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా రాయపోల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మహారాజ్ పురస్కారం స్వీకరించారు. రాష్ట్రస్థాయి అవార్డు రావడం సంతోషకరమని జిల్లా వైద్యాధికారి డాక్టర్ ధనరాజ్ అన్నారు.ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పునస్కరించుకొని హైదరాబాదులోని రవీంద్రభారతిలో మంగళవారం రాష్ట్ర స్థాయి అత్యుత్తమ అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అందిస్తున్న మెరుగైన సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు లభించింది. సిద్దిపేట జిల్లాకు రాష్ట్రస్థాయి పురస్కారం రావడం ఎంతో గర్వకారణమని జిల్లా వైద్యాధికారి తెలిపారు. డాక్టర్ మహారాజ్‌ను జిల్లా వైద్యాధికారి ధనరాజ్ అభినందించారు.ఈ సందర్భంగా డాక్టర్ మహారాజ్ మాట్లాడుతూ.. ఈ అవార్డు కేవలం తన ఒక్కడి కృషి వల్ల సాధ్యం కాలేదని, ఆస్పత్రిలో పనిచేసే నర్సింగ్ అధికారులు, ఏఎన్ఎంలు తదితర సిబ్బంది సమిష్టి కృషి ఫలితంగానే ఈ పురస్కారం వచ్చిందని వెల్లడించారు. తమ ప్రాథమిక కేంద్రంలోని ప్రతిఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఆయన రాష్ట్రస్థాయి అవార్డు రావడంతో తనపై మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. భవిష్యత్తులో మరింత కష్టపడి రాయపోల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అభివృద్ధికి కృషి చేస్తానని మాటిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ ధనరాజ్, గజ్వేల్ డిప్యూటీ వైద్యాధికారి ఎం. శ్రీనివాస్, డాక్టర్ అశ్లేష, లింగారెడ్డిపల్లి సబ్ సెంటర్ మీనూ ప్రియాంక, స్థానిక ఏఎన్ఎమ్ ప్రేమ, తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తు చేసుకున్న 30రోజులలో చెక్కు అందించాలి

**- ప్రభుత్వ పరంగా అమలు అయ్యే ఏ పథకం అయిన రూపాయి ఖర్చు లేకుండా అర్హులకు చేరాలి**
**-రాజకీయాల కు అతీతంగా సంక్షేమ పథకాల అమలు జరగాలి ప్రతీ ఇంటికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరాలి**
**- మే 31లోగ మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేలా సర్పంచులు చొరవ తీసుకోవాలి**
**- కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదల స్వంత ఇంటి కళ సాకారం అయింది**
**- అవినీతికి అవకాశం ఇవ్వకుండా సర్పంచులు పని చేయాలి**
**- మెదటి విడత ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేస్తనే రెండో విడత మంజూరు**
**- గత పాలకులు వేల కోట్ల ఆస్తులు కూడబెట్టుకున్నారు తప్ప ప్రజలకు చేసింది ఏమి లేదు**
**- తెలంగాణను అందినకాడికి దోచుకొని దివాళా తీయించారు**
**- ప్రభుత్వ పరంగా అమలయ్యే ఏ పథకం అయిన అర్హులైన నిరుపేదలకు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా చేరుతున్నాయి**
**-మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**









**తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘనపూర్/జఫర్గఢ్**
స్టేషన్ ఘనపూర్ మరియు జఫర్గఢ్ మండల కేంద్రాలలోని రైతు వేదికలలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి - షాదీ ముబారక్ చెక్కుల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జఫర్ గడ్ మండలానికి సంబందించిన 20మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 20లక్షల 02వేల 320రూపాయల విలువగల చెక్కులను మరియు 45మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 13లక్షల 29వేల రూపాయల విలువగల చెక్కులను మరియు స్టేషన్ ఘనపూర్ మండలానికి సంబందించిన 19మంది కళ్యాణ లక్ష్మి - షాదీ ముబారక్ లబ్ధిదారులకు 19లక్షల 02వేల 204 రూపాయల చెక్కులను అలాగే 38మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 15లక్షల 34వేల 300 రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంపిణి చేశారు.అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పై సర్పంచులు ప్రత్యేక చొరవ తీసుకొని మే 31లోపు మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని సూచించారు.ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల చెప్పాలని అధికారులతో సమస్య పరిష్కారం కాకపోతే నా దృష్టికి తీసుకురావాలని చెప్పారు. పూర్తి స్థాయిలో మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసిన గ్రామాలకే రెండో విడతలో ఇండ్లు కేటాయిస్తానని స్పష్టం చేశారు. వరి కోతలు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతీ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఐకేపి కొనుగోలు కేంద్రాలకు స్థానిక సర్పంచులు సహకారం అందించాలని సూచించారు. వ్యవసాయ శాఖ వారు వ్యవసాయ యాంత్రికరణ కు 50శాతం సబ్సిడీ తో రూటవేటర్లు, బేయిలర్స్, డ్రోన్లు, బ్యాటరీ స్ప్రేయర్స్ వంటి పనిముట్లు అందిస్తుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ యాంత్రికరణ ద్వారా పెట్టుబడి ఖర్చులు తగ్గి కొంతవరకు లాభసాటిగా ఉంటుందని తెలిపారు.వ్యవసాయ యాంత్రికరణ దిశగా రైతులను ప్రోత్సాహించాలని అన్నారు.ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని గత పాలకులు స్వార్థ ప్రయోజనాలకు ఉపయోంచుకున్నారని, వేల కోట్ల ఆస్తులు, వందల ఎకరాల భూములు కూడబెట్టుకున్నారే తప్ప ప్రజలకు ఒరేగబెట్టింది ఏమి లేదని విమర్శించారు.తెలంగాణ వనరులను అడ్డగోలుగా అందినకాడికి దోచుకొని 8లక్షల కోట్లు అప్పు చేసి దివాళా తీయించారాని ఆరోపించారు. ఇప్పుడు వాళ్లే ఏమి తెలియని సుద్దపూసల లెక్క నీతులు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.నియోజకవర్గంలో గత 15ఏళ్ళు ఎమ్మెల్యే గా ఉన్న వ్యక్తి పదవులు, పథకాలు, పనులు అమ్ముకోవడమే కాకుండా చిల్లర పనులు, చిలిపి చేష్టలతో నియోజకవర్గ పరువు తీసాడని అలాంటి వారి పరిస్థితి ఇప్పుడు ఏ విధంగా ఉందో మీకే తెలుసని అన్నారు.మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి పథకం ద్వారా 200యూనిట్ల ఉచిత విద్యుత్, దేశంలో ఎక్కడా లేని విధంగా పేద ప్రజలకు రేషన్ షాపుల ద్వారా ఉచిత సన్న బియ్యం పంపిణి, నిరుపేద కుటుంబాలకు రేషన్ కార్డులతో వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చేందుకు రైతులకు అండగా నిలుస్తూ రైతులకు రైతు భరోసా ద్వారా పెట్టుబడి సహాయం, సన్నాలకు 500బోనస్, కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసి మద్దతు ధర కల్పించడం, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ వంటి రైతు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. పేద ప్రజల స్వంత ఇంటి కళను సాకారం చేసేందుకు అత్యంత ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణలను చేపట్టి ఇల్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని అన్నారు. ఈ నియోజకవర్గంలోని ఏ గ్రామానికి వెళ్లిన పదుల సంఖ్యలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు.సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు ఎక్కడా ఏవిధమైన అవినీతికి ఆస్కారం ఇవ్వకుండా పని చేయాలని సూచించారు.నిజమైన అర్హులకు సంక్షేమ పథకాలు అందే విధంగా చూడాలని అన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో రాజకీయాలు అవసరం లేదని అర్హత ఉన్నవారికి సంక్షేమ ఫలాలు అందించడమే మన ధ్యేయంగా ఉండాలని తెలిపారు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలబడితేనే వాళ్ళు మనల్ని గుర్తు పెట్టుకుంటారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్,మార్కెట్ కమిటీ చైర్మన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, తహసీల్దార్లు, ఎంపిడివోలు, సర్పంచులు, కౌన్సిలర్లు, ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ విధానాలకు వ్యతిరేకంగా వ్యకాస పోరాటాలకు పిలుపు"

**సత్తుపల్లిలో వ్యవసాయ కార్మిక సంఘం సమావేశం"**



**సత్తుపల్లి,ఆర్ సి,ఏప్రిల్ 7(తెలుగుగళం)న్యూస్:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పిలుపునిచ్చింది. సత్తుపల్లిలోని రావి వీరవెంకయ్య భవన్‌లో తన్నీరు కృష్ణార్జునరావు అధ్యక్షతన సంఘం డివిజన్ కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విదేశాంగ విధానంలో స్వతంత్రతను కోల్పోయి అమెరికా, ఇజ్రాయిల్ విధానాలను అనుసరిస్తోందని విమర్శించారు.యుద్ధ వాతావరణం వల్ల నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలపై భారమవుతుందని, యుద్ధాలకు వ్యతిరేకంగా దేశ ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. కఠిన నిబంధనలు, సాంకేతిక పద్ధతులతో కార్మికులకు ఉపాధి అవకాశాలు తగ్గిస్తున్నారని విమర్శించారు. బడ్జెట్‌లో తగిన కేటాయింపులు చేయకుండా గ్రామీణ కార్మికులను నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. ఉపాధి హామీ కింద సంవత్సరానికి 200 రోజులు పని కల్పించడంతో పాటు రోజుకు రూ.600 కూలి చెల్లించాలని డిమాండ్ చేశారు.జిల్లా అధ్యక్షుడు మెరుగు సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. వ్యవసాయ కార్మికులకు ఆర్థిక భరోసా, గృహాలు, మహిళలకు ఆర్థిక సహాయం వంటి హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాజ్యాంగ పరిరక్షణ కోసం కులం, మతం, ప్రాంతం తేడా లేకుండా ప్రజలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఉపాధి సమస్యల పరిష్కారం కోసం ఏప్రిల్ 20, 21 తేదీల్లో మండల కార్యాలయాల వద్ద, మే 15న కలెక్టరేట్‌ల ముందు జరిగే ధర్నాలను విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో: శీలం సత్యనారాయణరెడ్డి, జాజిరి శ్రీనివాసరావు, కువ్వారపు లక్ష్మణరావు, గాయం తిరుపతిరావు, చిమట విశ్వనాథం, పిల్లి నాగమణి, బండి వేలాద్రి, లక్ష్మీనారాయణ, రాంబాబు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పారామెడికల్ పోస్టుల భర్తీకి వెంటనే చర్యలు తీసుకోవాలి"

**- ప్రజావాణిలో వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల సంఘం వినతి"**






**హైదరాబాద్,ఏప్రియల్07 (తెలుగుగళం) న్యూస్:**
పారామెడికల్ పోస్టుల భర్తీపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఉద్యోగుల సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు ప్రజాభవన్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం సమర్పించారు.సంఘం నాయకులు మాట్లాడుతూ నర్సింగ్ అధికారి పోస్టులు 2322కు సంబంధించిన ఎంపిక జాబితాను వెంటనే విడుదల చేయాలని కోరగా, ఏప్రిల్ 9న జాబితా విడుదల చేస్తామని బోర్డు కార్యదర్శి హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఏఎన్ఎం పోస్టులు 1931కు సంబంధించి ఉన్నత న్యాయస్థానం తీర్పు ప్రకారం కాంట్రాక్టు విధానంలో పనిచేసిన వారికి 20 మార్కుల సేవా ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉందని పేర్కొన్నారు. ఈ విషయంలో న్యాయ సలహా ఆలస్యం అవుతున్నందున వెంటనే పూర్తి చేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు. రెండు రోజుల్లో న్యాయ సలహా వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపినట్లు పేర్కొన్నారు.ఫార్మసిస్ట్ గ్రేడ్-2 పోస్టులు 732 భర్తీపై తాత్కాలిక జాబితాను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశం న్యాయస్థానంలో ఉన్నందున న్యాయ సలహా ప్రభుత్వానికి అందిందని, దీనిపై ప్రభుత్వం త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని కోరారు.ఈ సమస్యల పరిష్కారం కోసం అనేక నెలలుగా పోరాటం కొనసాగిస్తున్నామని, ప్రభుత్వం కాలయాపన చేయకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని సంఘం గౌరవ అధ్యక్షుడు భూపాల్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో: పుష్పలత, పద్మ, స్వప్న, సునందతో పాటు ఏఎన్ఎం, ఫార్మసిస్ట్, నర్సింగ్ అధికారి విభాగాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలి"

**సత్తుపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతు సంఘం ధర్నా"**

**సత్తుపల్లి,ఆర్ సి ,ఏప్రియల్07(తెలుగు గళం) న్యూస్:** ధాన్యం కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించాలని తెలంగాణ రైతు సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం ఆధ్వర్యంలో సత్తుపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతులు ధర్నా నిర్వహించి అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం డివిజన్ కార్యదర్శి రావుల రాజబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో పంట కోతలు ప్రారంభమైనప్పటికీ రైతులకు తమ ధాన్యాన్ని విక్రయించేందుకు సరైన సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ వ్యాపారులు తక్కువ ధరలకు ధాన్యం కొనుగోలు చేస్తూ రైతులను దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రతి గ్రామంలో లేదా సమీప ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కనీస మద్దతు ధరను కచ్చితంగా అమలు చేయాలని, కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని, రైతులకు



చెల్లింపులు ఆలస్యం కాకుండా వెంటనే వారి ఖాతాల్లో జమ చేయాలని కోరారు. రైతుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని



హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మోరంపూడి పాండురంగారావు, కొలికపోగు సర్వేశ్వరరావు, మోరంపూడి వెంకట్రావు, పాకలపాటి ఝాన్సీ, వెంకటేశ్వరావు, రమేష్, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ అడ్డాలపై కొనసాగుతున్న రైడ్స్ - రూ.65 లక్షలు విలువ చేసే మత్తుపదార్థాలు స్వాధీనం




**హైదరాబాద్** నార్కోటిక్స్ ఎన్ఫోర్స్‌మెంట్ పోలీసులు నగరంలో మూడు చోట్లు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించారు. పెద్ద మొత్తంలో వివిధ రకాల డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ.65 లక్షలు ఉంటుందని టాస్క్ ఫోర్స్ డీసీపీ వైభవ్ గైక్వాడ్ వెల్లడించారు. ఈ మూడు కేసుల్లో ఒక అంతర్‌రాష్ట్ర డ్రగ్ పెడ్లర్‌తో పాటు స్థానిక డ్రగ్ పెడ్లర్, ముగ్గురు సబ్ పెడ్లర్‌లను అరెస్టు చేసినట్లు డీసీపీ తెలిపారు. వివరాల్లోకి వెళితే,నగరంలో మూడు చోట్ల ప్రత్యేక డ్రైవ్ : పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మొదటి కేసు చిలకలగూడ పోలీసు స్టేషన్ పరిధిలో సాయినిఖిల్ ?యాదవ్ అనే యువకుడిపై నమోదు చేసి అరెస్ట్ చేశామన్నారు. ఇతని నుంచి 150 గ్రాముల ఎండీఎంఏ స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. రెండో కేసులో సనత్?నగర్?లో అంతరాష్ట్ర డ్రగ్ పెడ్లర్ సింహాచలంను అరెస్ట్ చేశామని తెలిపారు. మూడో కేసు ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు చేశామని ఈ కేసులో అబ్దుల్లాపూర్‌కు చెందిన అక్షర్ పటేల్, ఆదిత్య వర్ధన్?లను అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. ఇద్దరు నుంచి ఎల్ఎస్‌డీ బ్లాట్స్, ఎక్స్టేసీ పిల్స్?ను స్వాధీనం చేసుకున్నమని డీసీపీ వైభవ్ గైక్వాడ్ పేర్కొన్నారు."ఈ కేసులో సబ్ పెడ్లర్ ఆదిత్య వర్ధన్ బిజనెస్ చేస్తారు. ఈ కేసులో నిందితుడి నుంచి 360 గ్రాముల ఎక్స్టేసీ పిల్స్, ఓజీ గంజా 41 గ్రాములు, ఎల్ఎస్‌డీ బ్లాట్స్ నాలుగు 0.12 గ్రాములతో పాటు, రూ.51 వేల నగదు, మొబైల్? ఫోన్, బైక్?లను స్వాధీనం చేసుకున్నాం. వాటి మొత్తం విలువ రూ.39.49 లక్షలు?. వీరు రెగ్యులర్?గా డీటీడీసీ, మిగతా కొరియర్? సర్వీసులను వినియోగించి గోవా నుంచి మెటీరియల్?ను తెప్పించుకునేవారు. దీనిని ఇక్కడ ఉన్న సబ్? పెడ్లర్లకు సరఫరా చేశారు. ఈ మూడు కేసుల్లో మొత్తం స్వాధీనం చేసుకున్న డ్రగ్స్ విలువ రూ.63,65,500లుగా అంచనా వేశాం. వీరిని జ్యుడీషియల్? కస్టడీకి పంపించాం" – వైభవ్ గైక్వాడ్, టాస్క్ ఫోర్స్ డీసీపీఈజీ మనీ కోసం డ్రగ్స్ వ్యాపారం : ఈ మూడు కేసుల్లో నిందితులు తొలుత డ్రగ్స్?కు అలవాటు పడినట్లు చెప్పారు. ఈజీ మనీ కోసం డ్రగ్స్ బిజినెస్ మొదలు పెట్టారని వివరించారు. డ్రగ్స్ కన్స్యూమర్లను కూడా గుర్తించామని అన్నారు. వారిని కూడా అదుపులోకి తీసుకుంటామని తెలిపారు."నిందితుల్లో అక్షయ పటేల్ గ్రాడ్యుయేషన్ పూర్తయ్యాక ఓ ప్రైవేటు సంస్థలో ఉద్యోగంలో చేరారు. తర్వాత టైల్స్ వ్యాపారాన్ని ప్రారంభించారు. దీనిలో నష్టాలు రావడంతో నెమ్మదిగా మత్తుకు అలవాటు పడ్డారు. కొంతకాలానికి సబ్? పెడ్లర్?గా, తరువాత పెడ్లర్?గా ఎదిగారు. ఈ మూడు కేసుల్లో నిందితులు మొదట్లో ఆర్థిక ఇబ్బందులకు లోనైన వారిగానే గుర్తించాం. వారి కష్టాల కారణంగా చదువును మధ్యలోనే నిలిపివేసి, డ్రగ్స్? వాడకానికి అలవాటు పడినట్లు తెలిసింది. తర్వాత డ్రగ్? పెడ్లర్లుగా మారారు" – వైభవ్ గైక్వాడ్, టాస్క్ ఫోర్స్ డీసీపీకేసు నమోదైతే ఉద్యోగంపై ప్రభావం : తెలంగాణ ప్రభుత్వం ఈ విషయంలో కఠినంగా వ్యవహరిస్తోందని డీసీపీ తెలిపారు. డ్రగ్స్ దందా కొనసాగిస్తున్న వారిపై, వినియోగదారులపై ప్రభుత్వం నిఘా పెట్టిందన్నారు. వినియోగదారుల్లో అనేక మంది చదువుకున్నవారు, ఐటీ ఉద్యోగులు, వైద్య వృత్తిలో ఉన్నారు. ఇలా అనేక మంది మత్తుకు అలవాటు పడుతున్నారని చెప్పారు. ఈ తరహా కేసులో పేరు నమోదైతే ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలు పొందే విషయంలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. యువత ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇంట్లో ఉండే కుటుంబ సంభ్యుల ప్రవర్తనలో తేడా కనిపిస్తే వారిని గమనించాలని సూచించారు. అనుమానం వస్తే పోలీసులకు ఫిర్యాదు చేయమని తెలిపారు.

## సాయిస్ఫూర్తి కళాశాలలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ అవగాహన సదస్సు"







**సత్తుపల్లి,ఆర్ సి,ఏప్రియల్07(తెలుగుగళం)న్యూస్** :సత్తుపల్లి మండల పరిధిలోని బి.గంగారం గ్రామంలో స్వయం ప్రతిపత్తి సాయిస్ఫూర్తి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. లయన్స్ ఇంటర్నేషనల్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు. ఈ సదస్సులో వైద్య నిపుణులు గుళ్లపూడి రమ్య (స్త్రీరోగ నిపుణి), శ్రీహరి (కిరణ నిర్ధారణ నిపుణుడు) ప్రసంగించారు. రమ్య మాట్లాడుతూ క్యాన్సర్‌పై విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు అవగాహన అవసరమని పేర్కొన్నారు. శ్రీహరి మాట్లాడుతూ బాల్యంలో వచ్చే క్యాన్సర్లు అరుదుగా ఉన్నప్పటికీ తొలిదశలో గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని తెలిపారు. బాల్యంలో కనిపించే రక్త సంబంధిత, మెదడు–నాడీ వ్యవస్థ, కడుపు, కంటి, ఎముకలు, మృదు కణజాలం, జనన కణజాలాలకు సంబంధించిన క్యాన్సర్లపై వివరించారు. లక్షణాలను ముందుగానే గుర్తించి వైద్యులను సంప్రదిస్తే 70 నుండి 90 శాతం వరకు పూర్తిగా నయం చేయవచ్చని సూచించారు. ఇక శ్రీధర్ మాట్లాడుతూ పిల్లల్లో ప్రవర్తనలో మార్పులు, అలసట, తరచూ నొప్పులు, చూపు సమస్యలు వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదన్నారు. రెండు వారాలకు పైగా సమస్యలు కొనసాగితే తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించాలని సూచించారు. కార్యక్రమంలో: ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యాధికుడు, హెటిరో ఫార్మాస్యూటికల్ సంస్థ అధినేత, రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారథిరెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టు సభ్యురాలు బండి అన్విద వర్చువల్‌గా పాల్గొని విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని తెలిపారు. కళాశాల కార్యదర్శి దాసరి ప్రభాకర్ రెడ్డి విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రిన్సిపాల్ వూటుకూరి శేషారత్నకుమారి, సైన్స్ మరియు హ్యూమానిటీస్ విభాగాధిపతి షేక్ మీరాసాహెబ్, వివిధ విభాగాలాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గతేడాది ఎస్ఎస్సీ స్పాట్ మూల్యాంకన రెమ్యూనరేషన్ తక్షణమే చెల్లించాలి'మిక కేంద్రానికి రాష్ట్రస్థాయి అవార్డు.



**రామగిరి, ఏప్రిల్ 07 :** టీటీజేఏసీ, యూఎస్‌పీసీ, జేఏసీటీఓ నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో గల లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ నందు నిర్వహిస్తున్న పదో తరగతి పరీక్షల మూల్యాంకన కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. గత సంవత్సరం 2025 మార్చిలో నిర్వహించిన ఎస్.ఎస్.సీ స్పాట్ మూల్యాంకనంలో పాల్గొన్న ఉపాధ్యాయులకు పారితోషికం ఇంతవరకు ఇవ్వకపోవడం, అలాగే తెలంగాణ ప్రభుత్వం 2024 అక్టోబర్ లో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణనలో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు పారితోషికం చెల్లించాలని పలుమార్లు ప్రాతినిధ్యాలు చేసినప్పటికీ ప్రభుత్వం ఇప్పటివరకు చెల్లించకపోవడం వల్ల ఉపాధ్యాయులు అసంతృప్తితో ఉన్నట్లు తెలిపారు. 10వ తరగతి మూల్యాంకన విధులకు చెల్లించే పారితోషికం గత 7 సంవత్సరాలుగా పెంచలేదన్నారు.

ఇంటర్మీడియట్ పేపర్ వాల్యుయేషన్ ఇప్పటికే రెండుసార్లు పెంచినప్పటికీ ఎస్ఎస్సీ స్పాట్ రేట్లు ఏడు సంవత్సరాల నుండి అదే రెమ్యూనరేషన్ కొనసాగిస్తున్నారన్నారు. కావున ఆాజ స్పాట్ రేట్లు కనీసం 50 శాతం పెంచాలని, ఈ సంవత్సరం స్పాట్ విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు మూల్యాంకనం పూర్తి కాగానే మూల్యాంకన చివరి రోజునే పారితోషికం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ రోజు మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఆాజ స్పాట్ మూల్యాంకన కేంద్రం లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాల వద్ద ఖజీూజ, ఖ్రూజ, జీూజూ ఉపాధ్యాయ జె.ఎ.సి. సంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన అనంతరం స్పాట్ క్యాంపు అధికారికి వినతిపత్రం అందజేశారు.

పదవ తరగతి మూల్యాంకన మరియు కుల గణన పారితోషికం చెల్లించుటకు తగు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో తదుపరి భవిష్యత్ కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ కాలం నారాయణరెడ్డి, మేకల జాన్ రెడ్డి, సత్తయ్య, టీఎస్ యూటీఎఫ్ పెరుమాళ్ల వెంకటేశం, ఎడ్ల సైదులు, నర్రా శేఖర్ రెడ్డి, అరుణ, గేర నరసింహ, నలపరాజు వెంకన్న పద్మ, మమత, శ్యాం, రవీందర్, టీడీఎఫ్ నుండి వెంకటేశ్వర్లు, వెంకులు ఏడుకొండలు, ఎస్ టి యు టి ఎస్ భాను ప్రకాష్, టీఆర్టీఎఫ్ జనార్ధన్, ఎండీ. యూసీఫొద్దీన్, టీటీజేఏసీ, యూఎస్‌పీసీ, జేఏసీటీఓ జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

## కార్మికులకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ"









**సత్తుపల్లి,ఆర్ సి,ఏప్రియల్07(తెలుగుగళం)న్యూస్:** సత్తుపల్లి మండల పరిధిలోని కిష్టారశీ గ్రామంలో వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని సింగరేణి యాజమాన్యం కార్మిక సంక్షేమ చర్యలను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా కిష్టారం ప్రాజెక్ట్‌లో కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో: ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏ.ఎల్.ఎస్.వి. సునీల్ వర్మ, మైన్ మేనేజర్ రామకృష్ణ, ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి కిషోర్, ఐఎన్‌టీయూసీ పిట్ కార్యదర్శి బాలాజీ పాల్గొన్నారు. అధికారులు స్వయంగా కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలంలో కార్మికులు అధిక ఉష్ణోగ్రతల మధ్య కష్టపడి పనిచేస్తున్నారని, వారి ఆరోగ్యం కాపాడేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్మికులు తగిన జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని సూచించారు. ఇదిలా ఉండగా కిష్టారం ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్‌లో సింగరేణి యాజమాన్యం తరఫున ఇంటర్ ఏరియా ప్రథమ చికిత్స పోటీలు నిర్వహించారు. ఈ పోటీల ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ప్రథమ చికిత్స అందించే నైపుణ్యాలను పెంపొందించడమే లక్ష్యమని పేర్కొన్నారు.

## నగరంలో నానాటికీ పెరుగుతున్న ట్రాఫిక్ సమస్య - కార్ పూలింగే సరైన పరిష్కారమా?




**హైదరాబాద్** నగరంలో ఐటీ సెక్టార్‌లో వేల సంఖ్యలో ఐటీ, వాణిజ్య, వ్యాపార సంస్థలు ఉన్నాయి. వీటిలో లక్షలాది మంది రోజూ విధులు నిర్వర్తిస్తున్నారు. వారిలో చాలా మంది సింగిల్ రైడింగ్‌తో ప్రయాణాలు సాగిస్తుండటంతో కొన్ని సమయాల్లో తీవ్ర ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. ఈ ప్రాంతంలో గంటకు సుమారు 10 వేలకు పైగా వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయని ఓ అధ్యయనంలో వెల్లడైంది. అధికశాతం మంది ఉద్యోగులు కార్లలో, బైక్‌లపై ఒక్కొక్కరే ప్రయాణం చేస్తున్నారు.కార్‌పూలింగ్‌తో ట్రాఫిక్ చిక్కులు దూరం : వర్షం కురిసిన సందర్భాల్లో ప్రతిసారీ హైటెక్ సిటీ, మాదాపూర్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, కొండాపూర్, గచ్చిబౌలి తదితర ప్రాంతాల్లో వాహనదారులు నరకయాతన అనుభవిస్తున్నారు. ఈ సమస్యకు పరిష్కారం చూపే దిశగా గచ్చిబౌలి, హైటెక్ సిటీ, మైండ్‌స్పేస్, సైబరాబాద్ ప్రాంతాల్లో కార్ పూలింగ్ లేదా బైక్ షేర్‌తో పాటు ఆర్టీసీ, మెట్రో సేవలను విరివిగా ఉపయోగించుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు. పూలింగ్ విధానాన్ని ప్రోత్సహించి ట్రాఫిక్ సమస్యకు చెక్? పెట్టేందుకు ఇతర ప్రభుత్వ విభాగాలతో కలిసి కార్యాచరణ రూపొందిస్తున్నారు. నగరవాసులు వ్యక్తిగతంగా ఉపయోగించే కార్లలో దాదాపు 75 శాతం వరకు ఒకరిద్దరు మాత్రమే ఉంటున్నారు. భాగ్యనగరంలో రోడ్లను ఎంతగా విస్తరించినప్పటికీ పెరుగుతున్న వాహనరద్దీకి మాత్రం సరిపోవడం లేదు. దీంతో కారు పూలింగ్ విధానంతో సమస్యకు చెక్ పెట్టవచ్చున్నది ట్రాఫిక్ పోలీసుల ఆలోచనగా తెలుస్తోంది.ప్రయోజనలెన్నో :కారులో లేదా ద్విచక్రవాహనంపై ఒక్కరే ప్రయాణించడం కంటే సహచరులతో కలిసి రాకపోకలు సాగించవచ్చు. ఒక్కో రోజు ఒక్కొక్కరు వాహనం డ్రైవ్ చేయాలి. ప్రయాణ ఖర్చు పంచుకోవడం వల్ల ఆయిల్? వ్యయ భారమూ కొంత తగ్గుతుంది.ఇప్పటికే హైటెక్ సిటీ, గచ్చిబౌలి, మాదాపూర్, సైబరాబాద్ ప్రాంతాల్లో కార్ పూలింగ్, బైక్ షేర్‌ల కోసం క్విక్ రైడ్, పూలిట్ లాంటి పలు యాప్‌లు అందుబాటులో ఉన్నాయి.ప్రభుత్వం, పోలీసులు సంయుక్తంగా ఆయా సంస్థలు పూలింగ్ యాప్‌లు, రూట్ బేస్డ్ కారు పూలింగ్ నెట్‌వర్క్‌లను అందుబాటులోకి తీసుక్లను ఎంతగా విస్తరించినప్పటికీ పెరుగుతున్న వాహనరద్దీకి మాత్రం సరిపోవడం లేదు. దీంతో కారు పూలింగ్ విధానంతో సమస్యకు చెక్ పెట్టవచ్చున్నది ట్రాఫిక్ పోలీసుల ఆలోచనగా తెలుస్తోంది.ప్రయోజనలెన్నో :కారులో లేదా ద్విచక్రవాహనంపై ఒక్కరే ప్రయాణించడం కంటే సహచరులతో కలిసి రాకపోకలు సాగించవచ్చు. ఒక్కో రోజు ఒక్కొక్కరు వాహనం డ్రైవ్ చేయాలి. ప్రయాణవచ్చినట్లయితే ఉద్యోగులకు భద్రత కూడా ఉంటుంది.మియాపూర్–గచ్చిబౌలి, కూకట్‌పల్లి నుంచి హైటెక్ సిటీ, హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్, కొండాపూర్ ప్రాంతాల్లో పలు రకాల కార్ పూలింగ్ సేవలు అందుబాటులో ఉన్నాయి. చాలామంది ఐటీ ఉద్యోగులు, ఇతరులు వీటిని సద్వినియోగం చేసుకుంటున్నారు.

ప్రజారవాణా వ్యవస్థను సద్వినియోగం చేసుకోవడం వల్ల ప్రభుత్వానికి కూడా ఆదాయం సమకూరుతుంది.కార్‌పూలింగ్, బైక్ షేరింగ్ లాంటి వాటివల్ల సమయం, డబ్బు ఆదా అవుతుంది.ఈ సేవలను ఉపయోగించుకోవడం వల్ల ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకుండా ఉంటుంది.మన గమ్యస్థానానికి నేరుగా బస్సు వెళ్లే అవకాశం ఉండొచ్చు లేకపోవచ్చు. స్థానికంగా ఉండే ఆటోలు, ఇతర వాహనాలకు అదనపు ఖర్చు కాకుండా కార్ పూలింగ్‌తో నేరుగా వెళ్లవచ్చు. బస్సులు, రైళ్లు సకాలంలో దొరక్కపోవడం వల్ల ముఖ్యమైన పనులు ఆలస్యం కాకుండా చూసుకునేందుకు అవకాశం ఉంటుంది. దీనివల్ల సమయం ఆదా అవుతుంది.

రోజూ ఒక్కరే ప్రయాణం చేయడం వల్ల బోరు కొడుతుంది. కార్ పూలింగ్ విధానంలో నలుగురు కలిసి వెళ్లడం వల్ల ప్రయాణం సరదాగా, సాఫీగా సాగేందుకు అవకాశం ఏర్పడుతుంది. ఎక్కువ మంది ఉంటే రాత్రి వేళల్లో జరిగే ప్రమాదాలు తగ్గేందుకు అవకాశం ఉంది.

అప్రమత్తత అవసరం : కార్ పూలింగ్ వల్ల అనేక ప్రయోనాలున్నప్పటికీ అప్రమత్తంగా ఉండాలంటున్నారు అనుభవజ్ఞులు. అనధికారిక కార్ పూలింగ్ నిర్వాహకుల కారణంగా మహిళలకు భద్రత సమస్యలు, దొంగతనాల భయం ఉండే అవకాశం ఉంది. ప్రయాణ ఖర్చులు లెక్కల్లో పక్కాగా లేకుంటే వివాదాలు వచ్చే అవకాశం ఉంది.

## బంకుల్లో ఆటో ఎల్పీజీ కొరత లేకుండా చూడాలి: కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర



**హైదరాబాద్, ఏప్రిల్07:** ఆటో ఎల్పీజీ తెప్పించి బంకుల్లో ఎక్కడా కొరత లేకుండా చూడాలని కంపెనీలకు తెలంగాణ పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర స్పష్టం చేశారు. గత వారం రోజులుగా కంపెనీలు మంచి పనితీరు కనబరిచాయని తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లో ఆటో ఎల్పీజీ (ూాబ్‌శీ వ్రా+) సరఫరా చేసే ప్రైవేట్ మార్కెటింగ్ కంపెనీలతో కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. గత వారం రోజుల్లో మొత్తం 363 మెట్రిక్ టన్నుల ఆటో ఎల్పీజీని తెప్పించి సరఫరా చేశారని వివరించారు.

మూతపడిన 17 బంకులను మళ్లీ తెరిపించారని పేర్కొన్నారు. గ్యాస్ సరఫరాను పెంచి, మూతపడిన బంకులను మళ్లీ తెరిపించడంలో సూపర్ గ్యాస్ (ూబజూవతీ +ఘం), గో గ్యాస్ (+శీ +ఘం), టోటల్ ఎనర్జీస్ (ుశీఱశ్రీ జుఅవతీస్త్రఱవం), ప్రైమ్ ఫ్యూయల్ (ూతీఱఎవ ఖీబవశ్రీ) కంపెనీలు చేసిన కృషిని ఈ సందర్భంగా కమిషనర్ అభినందనలు తెలిపారు. పని తీరు ఏ మాత్రం మెరుగు పరుచుకోని పలు కంపెనీల పట్ల ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

ఆటో ఎల్పీజీని అధికంగా తెప్పించి, బంకులన్నింటిలో సరఫరా చేయాలని కంపెనీలకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఆటో డ్రైవర్ల ఉపాధి దెబ్బతినకుండా ఉండాలంటే ఆటో ఎల్పీజీ సరఫరా ఆగకుండా చూడాలని ఆయిల్ కంపెనీలకు పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో ఆటో గ్యాస్ కొరత రాకుండా ఉండేందుకు చర్యలు చేపట్టామన్నారు. బంకులకు గ్యాస్ వస్తున్న లెక్కలను పౌరసరఫరాల శాఖ ప్రతి రోజు పర్యవేక్షిస్తుందని కమిషనర్ స్టీఫెన్ రవీందర్ వెల్లడించారు. ఏదైనా సమస్య ఉంటే హెల్ప్ లైన్ 1967కు ఫోన్ చేయాలని సూచించారు.

# ఆశా కార్యకర్తల సేవలు అమూల్యం- -జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి టేకుమట్ల**

భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం వెలిశాల గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలకు "ఆశా డే"శుభాకాంక్షలు తెలియజేస్తూ,ప్రజారోగ్య పరిరక్షణలో వారి సేవలు అమూల్యమని కొనియాడారు.కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 11వ తేదీ వరకు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వివిధ ఆరోగ్య కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు.ఆశా కార్యకర్తలు గ్రామ,మండల స్థాయిలో గర్భిణీలకు సమయానికి పరీక్షలు నిర్వహిస్తూ సుఖ ప్రసవాలు జరిగేలా చూడాలని,మాతా–శిశు మరణాలు నివారించేందుకు కృషి చేయాలని ఆదేశించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోజుకు సుమారు 70 మంది వరకు వైద్య సేవలు పొందుతున్నారని వైద్యులు వివరించగా,ఓపీ సేవలను మరింత విస్తరించాలని సూచించారు.ఈ కేంద్ర పరిధిలో పోషణ లోపంతో బాధపడుతున్న చిన్నారుల వివరాలను అడిగి తెలుసుకున్న కలెక్టర్,అలాంటి కేసులు లేవని తెలియడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. అయినప్పటికీ గ్రామం,మండలాల వారీగా పోషణ లోపం ఉన్న చిన్నారుల జాబితా సిద్ధం చేయాలని సూచించారు.బాల్యం నుంచే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం అవసరమని,ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ప్రయోగశాలను పరిశీలించి, అందుబాటులో ఉన్న సదుపాయాలు, నిర్వహిస్తున్న పరీక్షలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ స్వరూప రాణి,ఎంపీడీవో అనిత,వైద్యులు డాక్టర్ నాగరాణి,హారిక,సర్పంచ్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి జిల్లాలో మిరప తోటల సందర్శన

**- రైతులకు శాస్త్రీయ పద్ధతులపై అవగాహన**





**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి చిట్యాల**

భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం గోపాలపురం గ్రామంలో సాగవుతున్న మిరప తోటలను మహబూబాద్ జిల్లా మల్యాల ఉద్యాన పరిశోధన స్థానం శాస్త్రవేత్త హెడ్ డా. ఏ. అడ్లూరి ప్రశాంత్ కుమార్ పరిశీలించారు.జిల్లా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన క్షేత్రస్థాయిలో రైతులతో మాట్లాడి,మిరప కోత అనంతరం అనుసరించాల్సిన సమగ్ర యాజమాన్య పద్ధతులపై విపులంగా అవగాహన కల్పించారు.మిరప పంటలో అధిక దిగుబడి,మెరుగైన నాణ్యత సాధించాలంటే పంట అవశేషాల సరైన నిర్వహణ,నేల ఆరోగ్య సంరక్షణ,సమతుల్య ఎరువుల వినియోగం,కీటకాలు వ్యాధుల నియంత్రణ చర్యలు కీలకమని వివరించారు.ఆధునిక సాగు పద్ధతులను అవలంబించడం ద్వారా రైతులు ఖర్చులను తగ్గించి లాభాలను పెంచుకోవచ్చని సూచించారు.అనంతరం జిల్లా ఉద్యానవన శాఖ కార్యాలయంలో కూరగాయల వాలంటీర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఇందులో మెరుగైన సాగు పద్ధతులు,పంటల ఎంపిక,నీటి నిర్వహణ,పంటల సంరక్షణ అంశాలపై సమగ్ర శిక్షణ ఇచ్చారు రాష్ట్ర ప్రభుత్వం కూరగాయల సాగును ప్రోత్సహించేందుకు అమలు చేస్తున్న పథకాలు ,మార్గదర్శకాలను కూడా వివరించారు.ఈ సందర్భంగా రైతులకు కూరగాయల మినీ విత్తనాల ప్యాకెట్లను పంపిణీ చేసి,తోటల విస్తరణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి ఏ. సునీల్ కుమార్, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస రెడ్డి,ఉద్యాన అధికారి మణి,ఉద్యాన విస్తరణ అధికారులు,సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# "వసతి గృహాలే నిర్లక్ష్యానికి నిలయాలా?" -- కలెక్టర్ అంకిత్ ఫైర్... ఇద్దరు వార్డెన్లపై తక్షణ సస్పెన్షన్












**తెలుగు గళం । భద్రాద్రి కొత్తగూడెం । ఏప్రిల్ 07**

ఇల్లందు పట్టణంలో ప్రభుత్వ వ్యవస్థల అసలు రూపం బయటపడింది. ఆసుపత్రుల నుంచి వసతి గృహాల వరకు ఎక్కడ చూసినా నిర్లక్ష్యం, అస్తవ్యస్త పరిస్థితులు కనిపించడంతో జిల్లా కలెక్టర్ అంకిత్ తీవ్ర ఆగ్రహంతో స్పందించారు. మంగళవారం నిర్వహించిన ఆకస్మిక తనిఖీలు అధికార యంత్రాంగం నిర్లక్ష్యాన్ని బహిర్గతం చేయగా, వెంటనే ఇద్దరు వార్డెన్లపై సస్పెన్షన్ వేటు పడింది.ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పరిస్థితులు కలెక్టర్‌ను ఆగ్రహానికి గురిచేశాయి. ఆసుపత్రి ఎదుట ప్రైవేట్ అంబులెన్స్ అనుమానాస్పదంగా నిలిపివేయడంపై అధికారులను నిలదీస్తూ, "ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ప్రైవేట్ దందాలు ఎలా?" అంటూ తీవ్రంగా ప్రశ్నించారు. అత్యవసర సమయంలో అధిక డబ్బు ఆశతో నిర్లక్ష్యం వహించడం వల్ల ఒక రోగి ప్రాణాలు కోల్పోయిన ఘటనపై మండిపడుతూ, సమగ్ర విచారణకు ఆదేశాలు జారీ చేశారు. "ఎమర్జెన్సీ సేవల్లో నిర్లక్ష్యం అస్సలు సహించం" అని హెచ్చరించారు.

ఇన్‌పేషెంట్ విభాగంలో రోగులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్, అందుతున్న వైద్య సేవలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. డయాలసిస్ కేసులు అధికంగా నమోదవుతున్న పరిస్థితిపై ప్రత్యేక అధ్యయనం చేయాలని ఆదేశించారు. సిబ్బంది హాజరు పుస్తకాలను పరిశీలించి విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ట్రైబల్ వెల్ఫేర్ బాలికల వసతి గృహంలో పరిస్థితులు మరింత ఆందోళనకరంగా కనిపించాయి. మెనూ పాటించకపోవడం, పోషకాహారం లోపించడం చూసి కలెక్టర్ తీవ్రంగా స్పందించారు. "పిల్లల ఆరోగ్యంతో ఆటలు ఆడితే సహించం" అంటూ స్పష్టం చేశారు. స్టోర్ రూమ్‌లో నాణ్యత లేని సరుకులు నిల్వ ఉంచడంపై మండిపడుతూ, తాగునీరు, ఫ్యాన్లు, భవన మరమ్మతులు వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ బాలుర పాఠశాలలో పరిస్థితులు మరింత దిగజారిపోయాయి. భోజనం సమయాలపై సిబ్బంది స్పష్టత లేకపోవడం, మెనూ అమలు లేకపోవడం, పరిశుభ్రత లోపాలు గమనించి కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన వార్డెన్ భరత్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలని ఆదేశించారు.

**"వార్డెన్ లేని వసతి గృహం?" -- కలెక్టర్ షాక్... వెంటనే సస్పెన్షన్ ఆదేశం**

ఇల్లందు షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ బాలుర వసతి గృహాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ అంకిత్‌కు అక్కడి పరిస్థితులు షాక్‌కు గురిచేశాయి. వసతి గృహంలో విద్యార్థులు ఉన్నప్పటికీ వార్డెన్ గానీ, సిబ్బంది గానీ ఎవరూ లేకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలిచింది."ఇది వసతి గృహమా... లేక పూర్తిగా వదిలేసిన స్థలమా?" అంటూ కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల భద్రతను పూర్తిగా పక్కనపెట్టిన ఈ ఘటనపై మండిపడుతూ, బాధ్యుడైన వార్డెన్‌పై కఠిన చర్యలు తీసుకుని వెంటనే సస్పెండ్ చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.బీసీ బాలుర వసతి గృహంలో కూడా సమయానికి భోజనం అందకపోవడం, సిబ్బంది పనితీరులో లోపాలు గమనించి వార్డెన్‌ను గట్టిగా హెచ్చరించారు. "విద్యార్థుల ఆహారం, ఆరోగ్యం మీ చేతుల్లో ఉంది -- ఇది బాధ్యత కాదు, విధి" అని స్పష్టం చేశారు.మొత్తంగా వసతి గృహాల నిర్వహణలో బయటపడిన ఘోర నిర్లక్ష్యం నేపథ్యంలో ఇద్దరు వార్డెన్లను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ అంకిత్ స్పష్టమైన సందేశం ఇచ్చారు."విద్య, వైద్యం, సంక్షేమ రంగాల్లో నిర్లక్ష్యానికి ఇక తావు లేదు... బాధ్యత లేకపోతే పదవి ఉండదు" అని తేల్చిచెప్పారు.ఈ తనిఖీలలో ఆసుపత్రి సూపరింటెండెంట్ హర్షవర్ధన్, ఆర్ఎంఓ రామ్ నివాస్, డాక్టర్ ప్రత్యూషతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇండస్ట్రీలో గట్స్ ఉన్న హీరో అతనొక్కడే



సినిమా పరిశ్రమలో స్టార్ పవర్, బడ్జెట్ నియంత్రణ, రిటర్న్ ఆన్ ఇన్వెస్ట్‌మెంట్ (=ా×) వంటి కీలక అంశాలపై దర్శకుడు రామ్ గోపాల్ వర్మ తన అభిప్రాయాలను పంచుకున్నారు. హాలీవుడ్ చిత్రాలైన ఫాస్ట్ అండ్ ఫ్యూరియస్ వంటివి కాన్సెప్ట్ ఆధారంగా విజయవంతమవుతాయని, డీవైన్ జాన్సన్ వంటి స్టార్లు ఉన్నప్పటికీ ప్రేక్షకులు కాన్సెప్ట్ కోసమే వెళ్తారని ఆయన పేర్కొన్నారు. దీనికి విరుద్ధంగా, భారతీయ సినిమాలో ప్రభాస్ వంటి స్టార్ హీరోల చిత్రాలు వారి స్టార్ పవర్ పైనే ఎక్కువగా ఆధారపడతాయని తెలిపారు. స్టార్ హీరోల సినిమాలలో ఇతర నటులను పెడితే ఆదరణ లభించకపోవచ్చని ఆయన అన్నారు. ఒక చిత్రం విజయం సాధించడంలో స్టార్ పవర్ పాత్రను విశ్లేషిస్తూ, కొన్నిసార్లు స్టార్ లేకపోయినా కథా బలం సినిమాను విజయపథంలో నడిపిస్తుందని అన్నారు.రుద్రవీణ, సాగర సంగమం, శంకరాభరణం వంటి చిత్రాలు స్టార్ ఇమేజ్ కంటే కథకు ప్రాధాన్యత ఇచ్చి విజయం సాధించినవని గుర్తు చేశారు. శంకరాభరణంలో సోమయాజులు, మంజు భార్గవి వంటి అప్పటికి అంతగా పరిచయం లేని నటులు ప్రధాన పాత్రలు పోషించడం అప్పట్లో ఒక సాహసమని వర్మ అభిప్రాయపడ్డారు. అయితే, అలాంటి చిత్రాలు కల్ట్ క్లాసిక్‌లుగా మారాయని తెలిపారు. భారీ బడ్జెట్ చిత్రాలైన కల్కి 2898 ఏడీ వంటి వాటిలో ప్రభాస్, అమితాబ్ బచ్చన్, దీపికా పదుకొనె వంటి స్టార్ల రెమ్యూనరేషన్ ఎక్కువగా ఉంటుందని, అలాంటి చిత్రాలపై రిటర్న్ ఆన్ ఇన్వెస్ట్‌మెంట్ సాధించడం సవాలుతో కూడుకున్నదని ఆయన అన్నారు. ఒక సినిమా బడ్జెట్ 400 కోట్లు అయ్యి, 200 కోట్లు నష్టం వస్తే, అదే 10-15 కోట్ల చిన్న సినిమాకు అంత నష్టం రాదని ఆయన గణాంకాలను వివరించారు. అయితే, పెద్ద సినిమాలు విజయం సాధిస్తే, తిరుగులేని లాభాలు వస్తాయని కూడా అంగీకరించారు.

## పీరియడ్స్‌తో సినిమా షూటింగుల్లో ఇబ్బంది పడ్డారా?




ప్రపంచం ఎంత ఆధునికంగా మారినా మహిళల విషయంలో కొన్ని విషయాలు మాత్రం ఇంకా మారలేదు. ముఖ్యంగా నెలసరి లేదా రుతుస్రావం గురించి మాట్లాడడానికి ఇప్పటికీ చాలా మంది మహిళలు జంకుతుంటారు. ఈ క్రమంలో టాలీవుడ్ సెన్సేషన్ శ్రీలీల పీరియడ్స్ తదితర మహిళల సమస్యలపై ఇన్ స్పైరింగ్ స్పీచ్ ఇచ్చింది. పేరుకు యంగ్ హీరోయిన్ అయినప్పటికీ శ్రీలీలలో సామాజిక స్పృహ ఎక్కువ. అందుకే పెళ్లి కాకుండానే పిల్లలను దత్తత తీసుకుని మరీ పోషిస్తోంది. మహిళలు, సామాజిక సమస్యలపై బాగా అవగాహన ఉన్న శ్రీలీల లేటెస్ట్ గా ఒక కార్యక్రమానికి హాజరైంది. మహిళలు కూడా పెద్ద ఎత్తున ఈ ప్రోగ్రామ్ కు హాజరయ్యారు. ఈ క్రమంలో షూటింగ్‌ల సమయంలో నెలసరి ఇబ్బంది కలిగిస్తుందా అని ఒకరు శ్రీలీలను అడిగారు. దానికి ఆమె ఇచ్చిన సమాధానం ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది."నేను ఇప్పటివరకు చాలా పాటలకు డ్యాన్స్ చేశాను. అయితే అందులో హిట్ సాంగ్స్ అన్నీ దాదాపు పీరియడ్స్ సమయంలోనే చేసినవే. ఆ పాటలకు సంబంధించి నాకు చాలా ప్రశంసలు లభిం చాయి. పీరియడ్స్ అనేవి ఒక మహిళకు సాకుగా ఉండకూడదనేది నా అభిప్రాయం. మనం మన శారీరక, మానసిక సమస్యలన్నింటినీ అధిగమించి ముందుకు సాగాలి. పురుషులతో సమానంగా మనం మహిళలుగా సమాన అవకాశాలు, సమాన అధికారం, సమాన హక్కులు కోరుతున్నప్పుడు, మన నెలసరిని ఒక సాకుగా చూపి ఎలా వెనక్కుపోగలం? మహిళలుగా, మనం మన శారీరక, మానసిక పరిమితులను అధిగమించి ముందుకు సాగాలి. మనల్ని మనం ముందుకు నెట్టుకోవాలి. నెలసరి మనకు ఒక సాకుగా ఉండకూడదు' అని శ్రీలీల సమాధానమిచ్చింది.




## సుడిగాలి సుధీర్ ఫస్ట్ లవ్ బ్రేకప్

బుల్లితెరపై హాస్య నటుడిగా, యాంకర్ గా తనదైన ముద్ర వేశాడు సుడిగాలి సుధీర్. మొదట్లో మ్యాజిక్ షోస్ ద్వారా సినీరంగంలోకి అడుగుపెట్టిన సుధీర్.. జబర్దస్త్ కామెడీ షో ద్వారా ఎక్కువగా పాపులర్ అయ్యాడు. ఆ తర్వాత చిత్రాల్లో చిన్న చిన్న పాత్రలు పోషిస్తూ.. ఇప్పుడు హీరోగా అలరిస్తున్నారు. ప్రస్తుతం సుధీర్ హీరోగా నటిస్తున్న సినిమా గోట్. దివ్య భారతి కథానాయికగా నటిస్తున్న ఈ సినిమా త్వరలోనే అడియన్స్ ముందుకు రానుంది. ఓవైపు వెండితెరపై నటుడిగా సందడి చేస్తున్న సుధీర్.. ఇటు బుల్లితెరపై యాంకర్ గా అలరిస్తున్నారు. మరోవైపు ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ ఆహా వేదికగా స్ట్రీమింగ్ అవుతున్న సర్కార్ సీజన్ 6కు హోస్టింగ్ చేస్తున్నారు. తాజాగా ఈ షోకు యాంకర్ విష్ణుప్రియ సైతం యాడ్ అయ్యింది. ఇద్దరూ కలిసి ఇకపై ఈ షోను నడిపించనున్నారు. గతంలో వీరిద్దరు కలిసి పోవే పోరా షో చేసిన సంగతి తెలిసిందే.తాజాగా విడుదలైన ప్రోమోలో పాపం ప్రతాప్ మూవీ టీమ్ సందడి చేసింది. తిరువీర్, స్నేహ, ప్రసాద్ బెహ్రా, రవి ఆంటోనీలు ఎంటర్టైన్ చేశారు. ఈ ఎపిసోడ్ లో చిత్రయూనిట్ ను సుధీర్ ప్రశ్నించాడు. ప్రతి ఒక్కరు తమ తొలి ప్రేమ గురించి చెప్పాలని అడగ్గా.. మీరు చెప్పండి అంటూ తిరువీర్ ప్రశ్నించాడు. దీంతో విష్ణు ప్రియ మాట్లాడుతూ.. 14 సంవత్సరాల రిలేషన్ షిప్ కదా.. ఎందుకు బ్రేకప్ అయ్యింది అని అడగ్గా.. సుధీర్ తన ఫస్ట్ లవ్ గురించి చెప్పుకొచ్చాడు.సుధీర్ మాట్లాడుతూ.. "14 ఏళ్ల రిలేషన్ షిప్.. స్కూల్ నుంచే పరిచయం, ప్రేమ. నేను ఇక్కడే హైదరాబాద్ వచ్చి పని చేసుకుంటున్నాను. తను వేరే వాళ్లను పెళ్లి చేసుకుంది అని తెలిసిందే. ఎందుకు అని అడిగాను. నేను ఇప్పుడు హ్యాపీగా ఉన్నాను. డిస్టబ్ చేయకు అంది. ఇంక ఏం మాట్లాడాలో అర్థం కాలేదు. నక్లెస్ రోడ్ లో అరుస్తూ పరిగెత్తాను" అంటూ ఆ రోజు జరిగిన సంఘటనను చెప్పుకొచ్చాడు. గతంలోనూ తన ప్రేమ, బ్రేకప్ గురించి బయటపెట్టిన సుధీర్..ప్రస్తుతం తన మీద తన ఫ్యామిలీ ఆధారపడి ఉందని... బ్రేకప్ చెప్పకపోతే ఇంతమంది ప్రేమ దొరికేది కాదేమో అని తెలిపారు.




## నేచురల్ స్టార్‌కు ఇష్టమైన హీరోయిన్.. అందంలో ఆమెను కొట్టేవారు లేరట

నేచురల్ స్టార్ నాని ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకుపోతున్నాడు. బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ ఫుల్ జోష్ లో ఉన్నాడు నాని. ఓ వైపు హీరోగా సినిమాలు చేస్తూనే మరో వైపు నిర్మాతగానూ రాణిస్తున్నాడు నాని. వాల్ పోస్టర్ బ్యానర్ లో సినిమాలు నిర్మిస్తున్నారు నాని.

నేచురల్ స్టార్ నాని ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకుపోతున్నాడు. బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ ఫుల్ జోష్ లో ఉన్నాడు నాని. ఓ వైపు హీరోగా సినిమాలు చేస్తూనే మరో వైపు నిర్మాతగానూ రాణిస్తున్నాడు నాని. వాల్ పోస్టర్ బ్యానర్ లో సినిమాలు నిర్మిస్తున్నారు నాని.

నేచురల్ స్టార్ నాని ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకుపోతున్నాడు. బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ ఫుల్ జోష్ లో ఉన్నాడు నాని. ఓ వైపు హీరోగా సినిమాలు చేస్తూనే మరో వైపు నిర్మాతగానూ రాణిస్తున్నాడు నాని. వాల్ పోస్టర్ బ్యానర్ లో సినిమాలు నిర్మిస్తున్నారు నాని.

టీవలే కోర్ట్ సినిమాను నిర్మించి మంచి విజయాన్ని అందుకున్నాడు. చిన్న సినిమాగా వచ్చిన కోర్ట్ మూవీ భారీ విజయాన్ని అందుకుంది. ఈ సినిమాకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన వచ్చింది. ఇక ఇప్పుడు నాని హీరోగా ప్యారడైజ్ సినిమా రిలీజ్ కు రెడీగా ఉంది. ఇటీవలే కోర్ట్ సినిమాను నిర్మించి మంచి విజయాన్ని అందుకున్నాడు. చిన్న సినిమాగా వచ్చిన కోర్ట్ మూవీ భారీ విజయాన్ని అందుకుంది. ఈ సినిమాకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన వచ్చింది. ఇక ఇప్పుడు నాని హీరోగా ప్యారడైజ్ సినిమా రిలీజ్ కు రెడీగా ఉంది.

శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ప్యారడైజ్ సినిమా తెరకెక్కుతుంది. ఈ సినిమాలో నాని డిఫరెంట్ లుక్ లో కనిపించనున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన పాటలు, పోస్టర్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.

గతంలో శ్రీకాంత్, నాని కాంబినేషన్ లో వచ్చిన దసరా సినిమా ఎంత పెద్ద హిట్ అయ్యిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇక ఇప్పుడు మరోసారి ఈ ఇద్దరూ కలిసి మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ గా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు త్వరలోనే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

## ఇండస్ట్రీని ఏలిన స్టార్ హీరో అతడు.. ఫెయిల్ కావడానికి కారణం ఇదే..



టాలీవుడ్ ఇండస్ట్రీలో నటుడు, నిర్మాతగా గుర్తింపు తెచ్చుకున్నారు మురళి మోహన్. అలాగే రియల్టర్, రాజకీయ నాయకుడిగా పలు రంగాలలో అపారమైన విజయాన్ని సాధించారు. తెలుగు సినీ పరిశ్రమలో తన సుదీర్ఘ ప్రస్థానం, విజయ రహస్యాలు, ఇతర నటులు ఎదుర్కొన్న సవాళ్లను పంచుకున్నారు. సినీ రంగంలో ఆర్థిక క్రమశిక్షణ ప్రాముఖ్యతను తెలియజేశారు. రామారావు, నాగేశ్వరరావు, కృష్ణ వంటి దిగ్గజాల కాలం నుంచి నేటి వరకు పరిశ్రమలో ఎంతోమంది విజయం సాధించారని, అయితే హరనాథ్, రాజబాబు వంటి కొందరు నటులు వ్యక్తిగత నిర్ణయాలు, ఆర్థిక నిర్వహణ లోపాలతో ఇబ్బందుల పాలయ్యారని మురళీ మోహన్ గుర్తుచేసుకున్నారు. "ఇండస్ట్రీకి వచ్చినప్పుడు ఎలా ఉండాలి, ఎలా ఉండకూడదు" అనేది ఈ అనుభవాల నుండి తాను నేర్చుకున్నానని తెలిపారు. గత తరంలో జరిగిన పొరపాట్లను నేర్చుకుని, తర్వాతి తరం హీరోలు ఆర్థికంగా ఎంతో క్రమశిక్షణతో వ్యవహరిస్తున్నారని, సంపాదించిన డబ్బును ఎలా పెట్టుబడి పెట్టాలో, ఎలా సురక్షితంగా ఉండాలో వారికి తెలుసని ఆయన పేర్కొన్నారు.

## మనిషి చాలా మంచోడే కానీ అది ఒక్కటే చెడ్డ అలవాటు..



క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా, విలన్ గా ఎన్నో సినిమాల్లో నటించి ప్రేక్షకులను మెప్పించారు నటుడు శివాజీ రాజా. కేవలం సహాయక నటుడిగానే కాదు హీరోగానూ సినిమాలు చేశారు శివాజీ రాజా.. ఓ వైపు వెండి తెరపై సినిమాలతో బిజీగా ఉంటూనే అమృతం సీరియల్ తో బుల్లితెరపై కూడా నవ్వులు పూయించారు. ఇక ఇప్పుడు శివాజీ రాజా హీరో, హీరోయిన్స్ కు తండ్రిగా నటిస్తూ మెప్పిస్తున్నారు. అలాగే పలు ఇంటర్వ్యూలో పాల్గొంటున్నారు ఆయన.. గతంలో శివాజీ రాజా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ అనేక ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఈక్రమంలోనే టాలీవుడ్ నటుడు దివంగత శ్రీహరి మరణం, దివంగత దాసరి నారాయణరావుతో తన బంధం, అలాగే మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఎన్నికలలో ఎదురైన అనుభవాలపై అనేక కీలక విషయాలను పంచుకున్నారు. డిస్కో శాంతి శ్రీహరి మరణానికి స్నేహితులే కారణమని చేసిన వ్యాఖ్యలపై శివాజీ రాజా స్పందించారు.

Printed and Published by Rayaparthi Bhanuprasad on be half Of Telugu galam
H.No: 1-6, Thammadapally-G, Guduru, PO: Thammadapalli 506316 , Jangoan , Telangana State,
Published at VARSHA PRUDHVI PUBLICATIONS & PRINTER GRAPHICS 3-63, Thanedharpalle, Ghanpur Station Mandal, Thanedharpalle 506143 Warangal ,Telangana State,
Rayaparthi Bhanuprasad TGTEL/25/A4366.